నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

**నేటి కందం- నేటికి అందం**

ఘనులగు రైటు సహోదరు
లనయము శోధన మొనర్చి యద్భుత గతిలో
మనెడి విమానము నెగిరిం
చిన ఈ దివసంబు మనకు శ్రేయము గూర్చెన్ !!

(14-12-1903 రైటు సోదరులు మొదటిసారి విమానాన్ని ఎగిరించిన రోజు)



-రాధశ్రీ


# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com


**చురక**

జమిలీ ఎన్నికలికా
జబర్దస్తీ అమలు
అవునన్నా కాదన్నా
అపుడింకా భ్రమలు
బుల్డోజర్ లాగ బిల్లు
బయటపడి వస్తుంది
సమాఖ్య స్ఫూర్తినింకా
చితికివేయ చూస్తుంది



-వేల్పుల


హైదరాబాద్ శనివారం 14-12-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :31 సంచిక:103 పేజీలు:6 వెల: రూ.1/-


# సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో అల్లు అర్జున్ అరెస్ట్



హైదరాబాద్, డిసెంబర్ 13:పుష్ప-2 బెనిఫిట్ షో సందర్భంగా హైదరాబాద్ లోని చిక్కడపల్లిలో ఉన్న సంధ్య థియేటర్ లో జరిగిన తొక్కిసలాట కేసులో హీరో అల్లు అర్జున్ ను నేటి ఉదయం చిక్కడపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు.

ఆయన నివాసానికి వెళ్లిన పోలీసులు ఘటన వివరాలను అందించి ఐకాన్ స్టార్ ను అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో థియేటర్ యజమానితో పాటు అల్లు అర్జున్ పై కూడా కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే అల్లు అర్జున్ ను పోలీసులు అరెస్ట్ చేశారు.

ఇక మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు బన్నీపై ఇప్పటికే నమోదు చేశారు. ఆయనపై పోలీసులు బీఎన్ఎస్ 105, 118 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. తాజాగా ఈ కేసులో చిక్కడ పల్లి పోలీసులు అల్లు అర్జున్ ఇంటికెళ్లి ఆయన్న అదుపులోకి తీసుకున్నారు. అనంతరం చిక్కడపల్లి పీఎస్‌కు తరలించారు. ఈ ఘటనలో పోలీసులు ఇప్పటికే సెక్యూరిటీగార్డ్ సహా థియేటర్ యజమాన్యానికి చెందిన మరో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు.

## పోలీసులపై అల్లు అర్జున్ అసహనం..

చిక్కడపల్లి పోలీసుల అరెస్ట్ చేసే సమయంలో అల్లు అర్జున్ నివాసం దగ్గర హైడ్రామా కొనసాగింది. పోలీసుల తీరుపై అల్లు అర్జున్ అసహనం వ్యక్తం చేశాడు. పోలీసులు తనను తీసుకెళ్లడంలో అభ్యంతరం లేదన్న అల్లు అర్జున్ ఉన్న పళంగా తమతో రావాలంటే ఎలా.. దుస్తులు మార్చుకునేందుకు అవకాశం కూడా ఇవ్వరా..? అంటూ ప్రశ్నించారు. దీంతో పోలీసులు అల్లు అర్జున్ బెడ్‌రూం వరకు వెళ్లి డ్రస్ మార్పించి టీ షర్ట్, షార్ట్‌లో పీఎస్‌కు తీసుకెళ్లారు.

## పోలీస్ వాహనంలో తండ్రి .. వద్దని వారించిన ఐకాన్ స్టార్

కాగా, అల్లు అర్జున్‌తోపాటు తండ్రి అల్లు అరవింద్ కూడా వాహనం ఎక్కాడు. అయితే తండ్రిని వాహనం ఎక్కొద్దంటూ వారించి కిందికి దించేశాడు. ఏం జరిగినా మంచైనా చెడైనా అంతా నాదేనంటూ చెప్పాడు. పోలీసుల రాక నేపథ్యంలో బన్నీ సతీమణి స్నేహారెడ్డి కన్నీళ్లు పెట్టుకున్నారు. దీంతో ఆమెను దగ్గరకు తీసుకొని ధైర్యం చెప్పాడు అల్లు అర్జున్. ఇక వేరే కారులో అల్లు అరవింద్, అల్లు శీరిష్ లు చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ కు వెళ్లారు.

## అల్లు అర్జున్‌కు షరతులతో మధ్యంతర బెయిల్

### అల్లు అర్జున్‌కు హైకోర్టులో భారీ ఊరట షరతులతో కూడిన బెయిల్ మంజూరు

సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాటలో అరెస్టైన నటుడు అల్లు అర్జున్‌కు హైకోర్టులో భారీ ఊరట లభించింది. పోలీసులు అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేసి నాంపల్లి కోర్టులో హాజరుపర్చగా మేజిస్ట్రేట్ 14రోజుల రిమాండ్ విధించారు. దీంతో కేసును కొట్టేయాలంటూ అల్లు అర్జున్ తరపు న్యాయవాదులు హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం అల్లు అర్జున్‌కు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. క్వాష్ పిటిషన్‌పై విచారణను వాయిదా వేస్తూ తక్షమే బెయిల్ మంజూరు చేసింది.

న్యాయమూర్తి ఈ పిటిషన్‌పై అత్యవసర విచారణ జరపాలని అల్లు అర్జున్ తరపున న్యాయవాది కోరగా.. కేసుపై సోమవారం విచారణ జరపాలని, అత్యవసర విచారణ అవసరం లేదని ప్రభుత్వ తరపు న్యాయవాది వాదించారు. క్వాష్ పిటిషన్‌పై విచారణను వాయిదావేస్తే తక్షణమే బెయిల్ మంజూరుచేసేలా ఆదేశాలు ఇవ్వాలని అల్లు అర్జున్ తరపు న్యాయవాది కోరగా.. ప్రభుత్వ తరపు న్యాయవాది బెయిల్ ఇవ్వొద్దని వాదించారు. బెయిల్, క్వాష్ పిటిషన్‌ను పరిగణలోకి తీసుకోవద్దని ప్రభుత్వ లాయర్ కోరారు. తన క్లైంట్‌పై పెట్టిన కేసు కొట్టేయాలని 118 (1) బీఎన్ఎస్ అల్లు అర్జున్‌కు వర్తించదని ఆయన తరపు లాయర్ నిరంజన్ రెడ్డి వాదించారు. అల్లు అర్జున్‌కు బెయిల్ ఇస్తే మీ అభ్యంతరం ఏమిటని ప్రభుత్వ న్యాయవాదిని న్యాయమూర్తి ప్రశ్నించారు. ఉద్దేశపూర్వకంగా ఈఘటనకు పాల్పడలేదని, తన క్లైంట్‌కు ఈ ఘటనతో ఎలాంటి సంబంధం లేదని నిరంజన్ రెడ్డి వాదించారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తూ తీర్పు వెలువరించారు.

### వాదనలు ఇలా..

క్వాష్ పిటిషన్‌పై విచారణ జరపలేమని న్యాయస్థానం చెప్పడంతో వెంటనే మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలని అల్లు అర్జున్ తరపు న్యాయవాది కోరారు. ప్రభుత్వ తరపు న్యాయవాది బెయిల్ ఇవ్వొద్దని వాదించారు. అయినప్పటికీ??? కేసు పూర్వాపరాలు పరిశీలించిన న్యాయస్థానం అల్లు అర్జున్‌కు బెయిల్ మంజూరు చేస్తూ నిర్ణయం వెలువరించింది.



### ప్రత్యేకంగా..

నిందితుడికి బెయిల్ కోసం ట్రయల్ కోర్టులో పిటిషన్ వేయాల్సి ఉంటుంది. కొన్ని సందర్భాల్లో ప్రత్యేకమైన కేసుల్లో పై న్యాయస్థానాలు కలుగజేసుకుని మధ్యంతర బెయిల్ ఇచ్చే అవకాశం ఉంటుంది. అల్లు అర్జున్ తరపు న్యాయవాదులు బెయిల్ పిటిషన్‌ను ట్రయల్ కోర్టులో వెయ్యకుండా కేసు కొట్టేయాలని క్వాష్ పిటిషన్ వేశారు. క్వాష్ పిటిషన్‌పై తక్షణ విచారణకు కోర్టు అంగీకరించకపోవడంతో బెయిల్ పిటిషన్‌ను పరిగణలోకి తీసుకోవాలని లాయర్ కోరడంతో హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తూ తీర్పు చెప్పింది. దీంతో జైలు నుంచి అల్లు అర్జున్ విడుదల కానున్నారు.

# కేంద్ర రైల్వే మంత్రితో సీఎం రేవంత్ భేటీ



హైదరాబాద్, డిసెంబర్ 13:కాజీపేటలో ఇంటిగ్రేటెడ్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నెలకొల్పాలని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు కేవలం కాజీపేట వాసుల కల మాత్రమే కాదని, యావత్ తెలంగాణ ప్రజల చిరకాల స్వప్న మని, దాన్ని సాకారం చేయడంలో కేంద్రం ముందుకు రావాలని కోరారు.

రాష్ట్ర ఎంపీలతో కలిసి సీఎం అశ్వనీ వైష్ణవ్ ని కలిశారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలో కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటును పేర్కొన్న విషయాన్ని ప్రస్తావించారు. కాజీపేట లో పీరియాడికల్ ఓవర్‌హాలింగ్ (పీవోహెచ్) వర్క్‌షాప్ ఏర్పాటు చేస్తున్నట్లు రైల్వే శాఖ ప్రకటించిందని గుర్తుచేస్తూ ఆ తర్వాత సైతం కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోరుతూ తాను లేఖ రాశానని చెప్పారు.అలాగే, వికారాబ ాద్ – కృష్ణా స్టేషన్ మధ్య పూర్తిగా రైల్వే శాఖ వ్య యంతో నూతన రైలు మార్గం నిర్మిం చాలని, తద్వారా ఇరు ప్రాంతాల మధ్య రావాణాకు 70 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని చెప్పారు. ఆ మార్గం నిర్మిస్తే దక్షిణ తెలంగాణలో మారుమూల వెనుకబడ ిన పరిగి, కొడంగల్ తదితర ప్రాంత ాలన్నీ సిమెంట్ క్లస్టర్, ఇతర పరిశ్ర మలు అభివృద్ధికి అవకాశం ఉంట ుందని వివరించారు. కల్వకుర్తి- మాచర్ల మధ్య నూతన రైలు మార్గం మంజూరు చేయాలని సీఎం కోరారు. కల్వకుర్తి నుంచి వంగూరు- కందుకూరు- దేవరకొండ- చలకుర్తి -తిరుమలగిరి మీదుగా మాచర్ల వరకు తాము ప్రతిపాదించే నూతన మార్గం ప్రతిపా దిత గద్వాల- డోర్నకల్, ఇప్పటికే ఉన్న మాచర్ల మార్గాలను అనుసంధా నిస్తుందని సీఎం వివరించారు. డోర్నకల్- మి ర్యాలగూడ (పాపట పల్లి-జాన్ పహ డ్), డోర్నకల్- గద్వాల ప్రతిపాదిత రైలు మార్గాలను పునఃపరిశీలించాలని సీఎంగారు విజ్ఞప్తి చేశారు. ఈ రెండు మార్గాల అలైన్‌మెంట్‌ను పునఃపరిశీలి ంచాలని కేంద్ర మంత్రిని కోరారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంట ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్, మల్లు రవి, సురేష్ శెట్కర్, పోరిక బలరాం నాయక్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, గడ్డం వంశీ, కడియం కావ్య, రామసహాయం రఘురామిరెడ్డి, కుందూరు రఘువీర్, ప్రభుత్వ సలహదారు మహమ్మద్ అలీ షబ్బీర్, మాజీ ఎంపీ హన్మంతరావు ఉన్నారు.

# ఏపీకి అవార్డుల పంట.. రాష్ట్రపతి చేతులమీదుగా స్వీకరణ !




అమరావతి, డిసెంబర్ 13:ఎన్టీఆర్ జిల్లాలోని ముప్పాళ్ల గ్రామ పంచాయతీ రాష్ట్రపతి అవార్డును దక్కించుకుంది. ముప్పాళ్ల గ్రామం జాతీయ స్థాయిలో సామాజిక న్యాయం, సోషల్ సెక్యూరిటీ విభాగాల్లో ఉత్తమ పంచాయతీగా ఎంపికై ఈ గౌరవాన్ని పొందింది. ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ముప్పాళ్ల గ్రామ సర్పంచ్ కుసుమరాజు వీరమ్మ, ఉపసర్పంచ్ నల్ల రవి, పంచాయతీ కార్యదర్శి సాయిరాం ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందుకున్నారు.అలాగే అనకాపల్లి జిల్లాలోని నాయంపూడి, తగరంపూడి పంచాయతీలు కూడా జాతీయ ఉత్తమ పంచాయతీ అవార్డులను అందుకున్నాయి.

# కుండపోత వర్షాలతో తమినాడు రాష్ట్రం అతలాకుతలం

చెన్నయ్ డిసెంబర్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );కుండపోత వర్షాలు తమినాడు రాష్ట్రాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. గత మూడు నాలుగు రోజుల నుంచి భారీ వర్షాలు కురుస్తుండటంతో వరదలు పలు ప్రాంతాలను ముంచెత్తాయి. రహదా రులు చెరువులను తలపిస్తున్నాయి. పలు కాలనీలు నీట మునిగాయి. పలు ఇల్లు ధ్వంసమయ్యాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున ్నారు. ఈ వర్షాలకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.కాగా, బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావం కారణంగా మరో 48 గంటల పాటు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ కేంద్రం(ఐఎండీ) హెచ్చరించింది. చెన్నై, మధురై, సేలం సహా 10 జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. రాష్ట్రంలోని 10 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. దీంతో అప్రమత్తమైన తమినాడు ప్రభుత్వం విద్యాసంస్థలకు సెలవు ప్రకటించింది.మరోవైపు, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో జలపాతాలు పొంగిపొర్లుతున్నాయి. దీంతో పర్యాటకులకు అనుమతి నిషేధించింది ప్రభుత్వం. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని అధికారులు అలర్ట్ చేశారు.

# అల్లు అర్జున్ అరెస్ట్ ను తప్పుపట్టిన బండి సంజయ్

**-నేరుగా బెడ్రూంకు వెళ్లి అరెస్ట్ చేస్తారా.. అని ప్రశ్న**

**-అల్లు అర్జున్ తప్పులేదన్న రాజాసింగ్**

హైదరాబాద్, డిసెంబర్ 13: సినీ నటుడు అల్లు అర్జున్ అరెస్ట్‌పై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందించారు. అల్లు అర్జున్ భారత సినిమాకు అంతర్జాతీయ గుర్తింపును తీసుకొచ్చారని, ఆయనకు గౌరవం ఇవ్వాలని? నేరస్థుడిగా చూడవద్దని బండి సంజయ్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. నేరుగా బెడ్రూంకు వెళ్లి అరెస్ట్ చేస్తారా.. అని ప్రశ్నించారు. దుస్తులు మార్చుకోనివ్వకుండా అరెస్ట్ చేయడమే మిటన్నారు.సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో పూర్తి వైఫల్యం ప్రభుత్వా నిదేనని ఆరోపించారు. థియేటర్‌లో తొక్కిసలాట కారణంగా మహిళ మృతి దురదృష్టకరమన్నారు. అయితే అక్కడకు వచ్చిన ప్రేక్షకులను కట్టడి చేయడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. పుష్ప-1 సినిమా భారీ విజయం తర్వాత పుష్ప-2పై అభిమానులు, సినిమా ప్రియులు భారీ అంచనాలతో ఉన్నారని తెలిపారు.

అయితే థియేటర్‌లో సరైన ఏర్పాట్లు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. సంధ్య థియేటర్ వద్ద ఇంతటి నిర్లక్ష్యం, నిర్వహణలేమి ఏమాత్రం ఆమోదయో గ్యం కాదన్నారు. అయితే అల్లు అర్జున్, అతని అభిమానులు గౌరవానికి అర్హులే తప్ప అక్కడ జరిగిన గందరగోళానికి వారు కారణం కాదని పేర్కొన్నారు.

సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనకు పూర్తి బాధ్యత పోలీసు శాఖదేనని రాజాసింగ్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ఇందులో అల్లు అర్జున్ తప్పేమీ లేదన్నారు. ఆయన తన విజయాలు, అవార్డులతో తెలుగు రాష్ట్రాలకు ఎనలేని గౌరవం తీసుకువచ్చారన్నారు. ప్రత్యక్షంగా అతను కారణం కాదని, కానీ అతనిని బాధ్యుడిని చేయడం సరికాదన్నారు. అక్కడ జరిగిన ఘటనలోని లోపాలను గుర్తించడానికి బదులు అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేయడం పాలనపై చెడు ప్రభావం చూపిస్తుం దని హెచ్చరించారు. ఈ ఘటనపై కాంగ్రెస్ ఆత్మపరిశీలన చేసుకోవాల్సి ఉందన్నారు. అల్లు అర్జున్ గౌరవానికి అర్హుడే తప్ప అతనిని క్రిమినల్‌గా చూడటం సరికాదని పేర్కొన్నారు.

# దండకారణ్యంలో మరో ఎన్‌కౌంటర్.. ఇద్దరు మావోయిస్టుల మృతి

**-ఛత్తీస్‌గఢ్ నెంద్ర అటవీ ప్రాంతంలో సంఘటన**

**-భారీగా ఆయుధాల స్వాధీనం**

హైదరాబాద్, డిసెంబర్ 13: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని దండకారణ్యంలో మరోసారి శుక్రవారం ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు మృతిచెందారు. కాగా, గురువారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందారని తెలిసింది. అటవీ ప్రాంతంలో సెర్చ్ చేస్తున్న భద్రతా దళాలు, మావోయిస్టుల మధ్యలో మరోసారి కాల్పులు జరిగాయి. ఇంకా వారి మధ్య కాల్పులు జరగడంతో దండకారణ్యం దద్దరిల్లితోంది.

బీజాపూర్ జిల్లా నెంద్ర అటవీ ప్రాంతంలో శుక్రవారం ఉదయం భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. మావోయిస్టుల కోసం ఈ నెల పదో తేదీ నుంచి భద్రతా బలగాలు, డీఆర్జీ, కోబ్రా, సీఆర్‌పీఎఫ్ జవాన్లు అడవులను జల్లెడ పడుతున్నారు. ఈ నేపథ్యంలో వారికి మావోయిస్టులు తారాసు పడ్డారు. దీంతో వారి మధ్య ఎదురు కాల్పులు జరిగాయి.

### ఆయుధాల స్వాధీనం..

ఈ ఎదురుకాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందినట్లు, సంఘటన స్థలం నుంచి ఆయుధాలు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసు ఉన్నతాధికారి జితేంద్ర యాదవ్ తెలిపారు. ఇంకా కాల్పులు కొనసాగుతున్నాయని, మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు.

# వారి సమస్యలు పరిష్కరిస్తా.. మంత్రి సీతక్క



బాసర, డిసెంబర్ 13: విద్యార్థుల సమస్యలను సావధానంగా విని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర పంచాయతీరాజ్ జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి సీతక్క అన్నారు. శుక్రవారం మంత్రి మంత్రి సీతక్క ఎమ్మెల్యే రామారావు పటేల్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, ఎమ్మెల్సీ దండే విటల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా ఎస్పీ జానకి షర్మిల తో కలిసి యూనివర్సిటీని సందర్శించారు. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసులో విద్యార్థులతో మంత్రి సీతక్క మాట్లాడారు.

ఈ సందర్భంగా విద్యార్థులు తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా సరిపడ ఫాకల్టీ లేకపోవడం పట్ల చదువుకు ఇబ్బందులు కలుగుతున్నాయని, 60శాతం మంది విద్యార్థినీలు ఉన్న యూనివర్సిటీలో రెగ్యులర్ గైనకాలజిస్ట్ ను నియమించాలని, మహిళా కేర్ టేకర్లను నియమిం చాలని, గతంలో ఉన్న మెస్ యాజ మాన్యాలే ఉన్నాయని, వారిని మార్చా లని, మినీ స్టేడియం ఏర్పాటు చేయా లని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

విద్యార్థుల సమస్యలను సావధానంగా విన్న మంత్రి విడతల వారీగా సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన మంత్రి తక్షణం కోటి రూపాయలను యూనివర్సిటీకి మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్జీయుకేటి ఇంఛార్జి విసి గోవర్ధన్, విద్యార్థులు ఆర్జియుకేటి అధికారులు పాల్గొన్నారు.

# రంజిత్ ను పరామర్శించిన టీయూడబ్ల్యూజే నేత విరాహత్



హైదరాబాద్, డిసెంబర్ 13:సినీ నటుడు మోహన్ బాబు చేసిన దాడిలో తలకు బలమైన గాయం తగిలి, సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎల9 జర్నలిస్ట్ రంజిత్ ను గురువారం నాడు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన రంజిత్ ను పలకరించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు.

రంజిత్ తలపై మోహన్ బాబు లోగో బాదడంతో తగిలిన బలమైన గాయం చూసి విరాహత్ ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ సంఘటనను తమ సంఘం తీవ్రంగా పరిగణిస్తుందని, నిందితుడికి చట్టపరంగా శిక్ష పడేంతవరకు ఆందోళన కొనసాగిస్తామని భరోసా ఇస్తూ, రంజిత్ కు ఆయన ధైర్యాన్ని అందించారు. విరాహత్ తో పాటు టీయుడబ్ల్యూజే ఉప ప్రధాన కార్యదర్శి కలుకూరి రాములు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ. రాజేష్, హెచ్.యూ.జె అధ్యక్షులు శిగా శంకర్ గౌడ్ లు రంజిత్ ను పరామర్శించారు.బాధిత జర్నలిస్టుకు మనోధైర్యాన్ని అందించిన ఎల9 ప్రతినిధి బృందంమోహన్ బాబు దాడిలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జర్నలిస్ట్ రంజిత్ ను ఎల9 మేనేజింగ్ ఎడిటర్ రజినీకాంత్, ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ మురళి కృష్ణ, అవుట్ పుట్ ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ డియస్ లు పరామర్శించి, ఆందోళన చెందవద్దని తాము అన్ని విధాలా అండగా ఉంటామని మనో ధైర్యాన్ని అందించారు. పరామర్శించిన వారిలో క్రైం బ్యూరో చీఫ్ విజయ్ సాతా, కో-ఆర్డినేటర్ ధర్మారెడ్డి, క్రైం రిపోర్టర్ ప్రణీత తదితరులు ఉన్నారు

# ప్రపంచ మానవాళిని నడిపిస్తున్నది శక్తి వనరులు మాత్రమే !

## (14 డిసెంబర్ "జాతీయ శక్తి పొదుపు (ఆదా) దినం" సందర్భంగా)

భారత కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా 14 డిసెంబర్ రోజున "జాతీయ శక్తి పొదుపు దినం (నేషనల్ ఎనర్జీ కన్జర్వేషన్ డే)" నిర్వహించుట ఆనవాయితీగా మారింది. దేశాభివృద్ధిలో శక్తి వనరుల పాత్ర అనిర్వచనీయం. దేశ ప్రగతిని కొలిచే ప్రమాణంగా తలసరి శక్తి వినియోగాన్ని తీసుకుంటారు. వివిధ కేంద్రాల్లో ఉత్పత్తి అవుతున్న శక్తిని ఆదా చేస్తూ, అవసరం మేరకు మాత్రమే విడుదల చేస్తూ, దేశాభివృద్ధికి బాటలు వేయడానికి 2002లో భారత ప్రభుత్వం "బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిసియెన్సీ" అనే సంస్థను నెలకొల్పడం జరిగింది. ఉత్పత్తి అవుతున్న శక్తిలో ప్రసార నష్టాలు, పంపిణీ నష్టాలను తగ్గిస్తూ ప్రతి ఒక్కరు బాధ్యతగా శక్తి వినియోగాన్ని విచక్షణతో చేయాల్సిన సమయం ఆసన్నమైనది.

### శక్తి వినియోగంలో భారతం:

ప్రపంచ దేశాల్లో చైనా, అమెరికా తర్వాత మూడవ అతి పెద్ద శక్తి వినియోగ దేశంగా భారత్‌కు పేరు ఉంది. 2023-24 వివరాల ప్రకారం భారత్‌లో తలసరి విద్యుత్తు ఉత్పత్తి 1,395 కెడబ్ల్యూహెచ్‌గా నమోదు అయ్యింది. ఇందులో 43 శాతం వరకు హైడ్రో పవర్ ఉత్పత్తి అవుతున్నది. అత్యధిక తలసరి విద్యుత్తు వినియోగ దేశాల జాబితాలో 53,929 కెడబ్ల్యూహెచ్‌తో ఐస్‌ల్యాండ్ ప్రథమ స్థానంలో ఉండగా నార్వే (28,056 కెడబ్ల్యూహెచ్), కువైట్ (21,076 కెడబ్ల్యూహెచ్), ఖతార్ (20,023 కెడబ్ల్యూహెచ్), యూఏఈ (17,342 కెడబ్ల్యూహెచ్) లాంటి దేశాలు జాబితా తొలి స్థానాలను దక్కించుకున్నాయి. 2023 వివరాల ప్రకారం భారత దేశంలో తలసరి ఎనర్జీ వినియోగం 985 కెడబ్ల్యూహెచ్ నమోదైనది. ఒక సాధారణ భారతీయ కుటుంబంలో వినియోగించే విద్యుత్‌లో 30 శాతం వరకు వృధా కావడం సోచనీయమే కాదు ఆక్షేపణీయం కూడా.

### సుస్థిర శక్తికి ప్రతి యూనిట్ పొదుపు ముఖ్యమే:

జాతీయ శక్తి పొదుపు దినం-2024 థీమ్‌గా "సుస్థిర శక్తి : ప్రతి వాట్ ముఖ్యమే" అను అంశాన్ని తీసుకున్నారు. వ్యక్తులు, కుటుంబాలు, పరిశ్రమలు, వ్యాపార సముదాయాలు, ప్రభుత్వ సంస్థలు లాంటి అన్ని క్షేత్రాల్లో శక్తి పొదుపు విధానాలను పాటిస్తూ, సుస్థిర పొదుపు బాటన నడవాలి, ఉత్పాదకత పెంచాలి. శక్తిని పొదుపు చేయడం అంటే ఉత్పత్తి చేయినట్లే అని ప్రచారం చేయాలి. శక్తి వినియోగం తగ్గితే పర్యావరణ పరిరక్షణకు ఊతం ఇచ్చినట్లే అని నమ్మాలి. రేపటి ప్రకాశవంతమైన సమాజానికి నేటి శక్తి పొదుపు ఆధారం అని తెలపాలి. శక్తి ఉత్పత్తి, వినియోగాలను తగ్గిస్తే భూమండలం నివాసయోగ్యంగా తయారు అవుతుంది.

శక్తి లేనిదే ప్రపంచం అంతా చీకటే. శక్తి లేనిదే ఒక్క క్షణం కూడా గడవదు. మనల్ని నడిపిస్తున్నది శక్తి మాత్రమే. ఉత్పత్తి అవుతున్న శక్తిని సక్రమంగా, సమర్థవంతంగా వాడుకోవడం, అనవసర నష్టాలను అదుపు చేయడం మన కనీస కర్తవ్యం. అనవసర కార్యాలకు శక్తిని వాడుకోవడం, వృధా చేయడం నేర సమానమని గమనిస్తూ ప్రతి యూనిట్ విద్యుత్తును సక్రమంగా వినియోగించుకుంటూ రేపటి ప్రపంచానికి దారి దీపంగా నిలుద్దాం, విద్యుత్ కొరత లేని భారతాన్ని నిర్మిద్దాం

– డా॥బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# 'కుంభ్ సహాయక్' చాట్‌బాట్‌ను ప్రారంభించనున్న ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, డిసెంబర్ 13:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ డిసెంబరు 13న ఉత్తరప్రదేశ్‌ను సందర్శించనున్నారు. ఆయన ప్రయాగ్‌రాజ్‌కు వెళ్ళి, మధ్యాహ్నం సుమారు 12 గంటల 15 నిమిషాలకు సంగమ్ స్థలానికి చేరుకొని పూజ, దర్శనం కార్యక్రమాల్లో పాలుపంచుకొంటారు. మధ్యాహ్నం దాదాపు 12 గంటల 40 నిమిషాలకు అక్షయ వట వృక్షానికి పూజచేసి, ఆ తరువాత హనుమాన్ మందిర్, సరస్వతీ కూప్‌లో దర్శనం, పూజాది కార్యక్రమాల్లో పాల్గొంటారు. మధ్యాహ్నం ఇంచుమించు ఒంటిగంటన్నరకు ఆయన మహాకుంభ్ ప్రదర్శన స్థలాన్ని చేరుకొని, ఆ ప్రదేశమంతా కలియతిరుగుతారు. ఈ కార్యక్రమం పూర్తయిన తరువాత, మధ్యాహ్నం సుమారు 2 గంటలకు రూ. 5500 కోట్లకు పైగా విలువైన అనేక అభివృద్ధి ప్రాజెక్టులను ప్రయాగ్‌రాజ్‌లో ప్రారంభిస్తారు. మహాకుంభ్ 2025ను దృష్టిలో పెట్టుకొని పూర్తి చేసిన వివిధ ప్రాజెక్టులను ప్రధాని ప్రారంభించనున్నారు. వీటిలో 10 కొత్త రోడ్ ఓవర్ బ్రిడ్జులు (ఆర్ఓబీస్) లేదా ఫ్లైఓవర్లు, శాశ్వత స్నాన ఘట్టాలు, నదీముఖానికి చేర్చే రహదారులు, తదితర ప్రాజెక్టులు భాగంగా ఉన్నాయి. ప్రయాగ్‌రాజ్‌కు చేరుకోవడానికి ఎలాంటి ఇబ్బంది ఎదురవకూడదనే ఉద్దేశంతో అక్కడ మౌలిక సదుపాయాలను పెంచడానికి ఉద్దేశించిన వివిధ రహదారి ప్రాజెక్టులివి.

'స్వచ్ఛ గంగ', 'నిర్మల గంగ' భావనకు కట్టుబడ్డ ప్రధానమంత్రి, ఆ దృక్పథంలో భాగంగా గంగానదికి దారితీస్తున్న చిన్న కాలవలను వేరే చోట్లకు మళ్ళించేందుకు, ఆ కాలవల నీటిని శుద్ధి చేసేందుకు ఉద్దేశించిన ప్రాజెక్టుల్ని కూడా ప్రారంభించనున్నారు. దీనితో, ఇక కలుషిత జలాన్ని నదిలోకి పంపించడానికి ఆస్కారమంటూ ఉండదు. తాగునీటికి, విద్యుత్తుకు సంబంధించిన వివిధ మౌలిక సదుపాయాల కల్పన ప్రాజెక్టులను కూడా ప్రధాని ప్రారంభిస్తారు.

భరద్వాజ్ ఆశ్రమ్ కారిడార్, శృంగ్‌వేర్పూర్ ధామ్ కారిడార్‌లతోపాటు ఇతర ప్రధాన దేవాలయ కారిడార్లను ప్రధాని ప్రారంభించనున్నారు. ఈ ప్రాజెక్టులు భక్తులకు మెరుగైన సంధాన సదుపాయాన్ని సమకూర్చడంతోపాటు ఆధ్యాత్మిక ప్రధాన పర్యటనకు ఊతాన్ని ఇస్తాయి.

కుంభ్ సహాయక్ అనే చాట్‌బాట్‌ను కూడా ప్రధానమంత్రి ప్రారంభించనున్నారు. ఇది మహాకుంభ్ మేళా 2025కు సంబంధించి భక్తులకు మార్గదర్శనం చేయడంతో పాటు కార్యక్రమాలకు సంబంధించిన తాజా సమాచారాన్ని అందిస్తుంటుంది.

# జనరల్ అశోక్ రాజ్ సిగ్దెల్ యొక్క మూడవ రోజు భారతదేశంలో రక్షణ సహకారాన్ని బలోపేతం చేయడంపై దృష్టి

న్యూఢిల్లీ, డిసెంబర్ 13:భారతదేశానికి తన అధికారిక పర్యటన యొక్క మూడవ రోజు, సుప్రబల్ జనసేవశ్రీ జనరల్ అశోక్ రాజ్ సిగ్దెల్, నేపాలీ సైన్యం యొక్క ఆర్మీ స్టాఫ్ (ఊాయా) చీఫ్, నేపాల్ మరియు భారతదేశం మధ్య రక్షణ సహకారాన్ని మరింత పటిష్టం చేయడానికి తన నిశ్చితార్థాన్ని కొనసాగించారు. జనరల్ సిగ్దెల్ ఈరోజు పూణేలోని ఇండియన్ డిఫెన్స్ ఇండస్ట్రీస్ సందర్శనపై దృష్టి సారించారు, తర్వాత డెహ్రాడూన్‌కు బయలుదేరారు, అక్కడ అతను డిసెంబర్ 14, 2024న ఇండియన్ మిలిటరీ అకాడమీ (ఎఓం)లో ప్రతిష్టాత్మకమైన పాసింగ్ అవుట్ పరేడ్‌ను సమీక్షిస్తారు. డెహ్రాడూన్ చేరుకున్న తర్వాత, జనరల్ సిగ్దెల్ రివ్యూయింగ్ ఆఫీసర్లకు హాజరయ్యారు. 'ఐఎంఏలో డిన్నర్.

జనరల్ సిగ్దెల్ టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ (ఁయాఒ) మరియు భారత్ ఫోర్జ్‌తో సహా పలు కీలకమైన డిఫెన్స్ ఇండస్ట్రీ స్థావనలను సందర్శించడంతో ఈ రోజు ప్రారంభమైంది. ఈ పర్యటన సందర్భంగా ఆయన భారత రక్షణ రంగానికి చెందిన సీనియర్ ప్రతినిధులతో సంభాషించి ఆలోచనలు పంచుకున్నారు. ఈ చర్చల్లో ఇరు దేశాల సైన్యాలు సాంకేతికతను అందిపుచ్చుకోవడంపై దృష్టి సారించారు.

COAS, నేపాలీ సైన్యం భారత సైన్యం యొక్క ''ఆత్మనిర్భర్'' కార్యక్రమాలను మరియు ఈ దిశలో భారత రక్షణ పరిశ్రమల సహకారాన్ని ప్రశంసించింది. అతను స్టాటిక్ ఎక్విప్‌మెంట్ డిస్‌ప్లేను కూడా గమనించాడు, అక్కడ అతను ఇటీవలే ఇండియన్ ఆర్మీలోకి ప్రవేశించిన సరికొత్త, అత్యాధునిక పరికరాలను పరిచయం చేశాడు.

పూణేలో తన నిశ్చితార్థాల తర్వాత, జనరల్ సిగ్దెల్ డెహ్రాడూన్‌కు బయలుదేరాడు, అక్కడ అతను ఎఓంలో 14 డిసెంబర్ 2024న షెడ్యూల్ చేయబడిన పాసింగ్ అవుట్ పరేడ్‌ని సమీక్షిస్తాడు. ఎఓంకి చేరుకున్న తర్వాత, అతను రివ్యూయింగ్ ఆఫీసర్స్ డిన్నర్‌కు హాజరై, ఫ్యాకల్టీ మరియు ప్రముఖులతో సంభాషించారు.

రివ్యూయింగ్ ఆఫీసర్‌గా, జనరల్ సిగ్దెల్ ఇండియన్ ఆర్మీలో తమ కెరీర్‌ను ప్రారంభించబోతున్న క్యాడెట్‌లను తనిఖీ చేస్తారు. ఈ శాశ్వత భాగస్వామ్యంలో భాగంగా, నేపాల్‌కు చెందిన ఇద్దరు క్యాడెట్‌లు, ఆఫీసర్ క్యాడెట్ బినోద్ భట్టా మరియు ఆఫీసర్ క్యాడెట్ ప్రబిన్ పాండే, కవాతు సందర్భంగా కమిషన్ చేయబడతారు, ఇది గర్వం మరియు భాగస్వామ్య సంప్రదాయానికి గుర్తుగా ఉంటుంది. వారి కమిషన్ భారతదేశం మరియు నేపాల్ మధ్య లోతైన పాతుకుపోయిన సైనిక సంబంధాలను నొక్కి చెబుతుంది, ఇది రక్షణ మరియు శిక్షణలో పరస్పర అభివృద్ధికి మరియు సహకారానికి నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.

# తాటిపర్తి గిరిజన ఆశ్రమ విద్యార్థిని మృతి.. బంధువుల ఆందోళన



అమరావతి, డిసెంబర్ 13:అనకాపల్లి జిల్లా మాడుగుల మండలం తాటిపర్తి గిరిజన ఆశ్రమ బాలికల వసతి గృహంలో 9వ తరగతి విద్యనభ్యసిస్తున్న విద్యార్థిని ముర్ల సత్యవతి (13) శుక్రవారం ఉదయం అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. గత వారం రోజుల నుండి విద్యార్థిని వసతి గృహంలో కడుపు నొప్పితో బాధపడుతున్నా, ఆరోగ్య పరిస్థితిపై తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వకుండా, సకాలంలో వైద్య సేవలు విద్యార్థినికి అందక పోవడంతోనే విద్యార్థిని మృతి చెందిందని సత్యవతి తల్లిదండ్రులు గంటన్నదొర, సన్యాసమ్మ ఆరోపిస్తున్నారు.

శుక్రవారం ఉదయం విద్యార్థినిని మాడుగులలో ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా, పరిస్థితి విషమించడంతో చోడవరంలో మరో ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూనే విద్యార్థిని మృతిచెందింది. అల్లూరి జిల్లా పాడేరు మండలం అయినాడ పంచాయతీ చీమలపల్లి గ్రామానికి చెందిన ఎస్టీ నూకదొరకు చెందిన విద్యార్థిని మృతి పట్ల అయినాడ గ్రామ పంచాయతీ సర్పంచ్ జీలుగుబోయిన ఈశ్వరరావు, ఆ గ్రామానికి చెందిన పలువురు వసతి గృహం వద్ద విద్యార్థిని మృతదేహంతో ఆందోళన నిర్వహించారు.

విద్యార్థిని మృతికి కారకులైన వార్డెన్, హెచ్ఎం, ఉపాధ్యాయులను తక్షణం సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ వసతి గృహంలో విద్యార్థినీలకు ఆరోగ్య రక్షణ లేదని, మెనూ కూడా సక్రమంగా అమలు చేయడం లేదని ఆరోపించారు. సంఘటనా స్థలానికి జిల్లా గిరిజన వసతి గృహాల అధికారిణి వై.నాగ శిరీష, మాడుగుల ఇన్‌ఛార్జ్ ఎస్సై బి.జోగారావు సంఘటనా స్థలానికి వచ్చి విద్యార్థిని మృతికి గల కారణాలపై ఆరా తీశారు.

# బ్రిటీష్ ప్రభుత్వం కూడా భరతమాత విగ్రహంపై గెజిట్ ఇవ్వలేదు

## -బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్ డిసెంబర్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూస);: తెలంగాణ తల్లి రూపాన్ని ఎలా మారుస్తారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. ఉద్యమంలో స్ఫూర్తి నింపిన రూపాన్ని విగ్రహంగా మలుచుకున్నామని చెప్పారు. తెలంగాణ తల్లిపై రేవంత్ రెడ్డి సర్కార్ గెజిట్ ఇవ్వడం దారణమన్నారు. బ్రిటిష్ ప్రభుత్వం కూడా భరతమాత విగ్రహంపై గెజిట్ ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వారి విగ్రహాలు పెట్టుకున్నామని, జీవో ఇస్తేనే వారి విగ్రహాలు పెడతామా అని ప్రశ్నించారు. ప్రజలను అవమానించేలా తెలంగాణ తల్లి జీవో ఇచ్చారన్నారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ ప్రయోజనాలే ముఖ్యమని, ప్రజలు కాదన్నారు. ఆ పార్టీది తెలంగాణ వాదం కాదని, కాంగ్రెస్ వాదమని విమర్శించారు. మీరు ముమ్మాటికీ కాంగ్రెస్ వాదులే తప్ప తెలంగాణ వాదులు కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ వాళ్లకు ఓట్లు ఉన్నప్పుడే తెలంగాణ ప్రజలు గుర్తుకు వస్తారని ధ్వజమెత్తారు. తెలంగాణ తల్లి చేతిలో బతుకమ్మ ఎందుకుని ప్రశ్నిస్తున్నారని, ఇందిరాగాంధీ, సోనియా, రాహుల్ కూడా బతుకమ్మ ఆడారన్నారు. బీఆర్ఎస్ హయాంలో బతుకమ్మను రాష్ట్ర పండుగగా గుర్తించామని చెప్పారు. జీవో కూడా విడుదల చేశామని గుర్తుచేశారు. ఎన్ని కేసులు పెట్టినా ఊరూరా తెలంగాణ తల్లిని నిలుపుకుంటామన్నారు. కేసులకు భయపడేది లేదని స్పష్టం చేశారు. బతుకమ్మని అవమానించేలా మాట్లాడిన మంత్రులపై ఏం చర్యలు తీసుకుంటారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తెలంగాణ తల్లి విగ్రహంలో బతుకమ్మని తొలగించి చెయ్యిగుర్తు పెట్టారని ఆరోపించారు.

# అందరికీ సంక్షేమం.. అదే స్వర్ణాంధ్ర విజన్-చంద్రబాబు



అమరావతి, డిసెంబర్ 13: అందరికీ ఆరోగ్యం, సంపద, సంతోషం ఇవ్వటమే స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యమని ఏపీ సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. పేదరికం లేని సమాజం అనేది మంత్రంగా మారాలని, ఆర్థిక అసమానతలు తగ్గించటమే ధ్యేయమన్నారు. విజయవాడ ఇందిరా గాంధీ స్టేడియంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర విజన్-2047 డాక్యుమెంటును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు, ముఖ్య అధికారులు పాల్గొన్నారు. పెద్దఎత్తున నిర్వహించే ఈ కార్యక్రమానికి కృష్ణా, గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల నుంచి దాదాపు 25 వేల మంది హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, ప్రభుత్వం, ప్రజలు, ప్రైవేటు భాగస్వామ్యంతో (పీ4 విధానంలో) పేదరిక నిర్మూలన చేయాలని సూచించారు.

### ప్రతి ఇంటిలో ఓ పారిశ్రామికవేత్త రావాలి

నాడు విజన్ 2020 సంకల్పంలో భాగంగా ప్రతి ఇంటి నుంచీ ఓ ఐటీ ఉద్యోగి తయారయ్యాడని, విజన్ 2047లో భాగంగా ఇప్పుడు ప్రతి ఇంటి నుంచి ఓ పారిశ్రామికవేత్త తయారు కావాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరికీ ఉద్యోగ, ఉపాధి కల్పనే రెండో సూత్రమని తెలిపారు. ఇందులో భాగంగా పరిశ్రమలు ఏర్పాటును ప్రోత్సహిస్తూ నాణ్యత కలిగిన ఉద్యోగాలిప్పించే దిశగా కృషి చేస్తున్నామన్నారు. ప్రపంచంలో తగ్గుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని రాష్ట్రంలో జనాభా హెచ్చు తగ్గులను సమన్వయం చేయటాన్ని ఉద్యమంగా చేపట్టాలని సూచించారు. నైపుణ శిక్షణ ఇప్పించి, మానవవనరుల అభివృద్ధి చేయటం మూడో సూత్రంలో ప్రధానమని తెలిపారు. తాగడానికి, వ్యవసాయానికి, పరిశ్రమలకు అవసరమైన నీటిని అందిస్తూ, నీటిభద్రతకు ప్రాధాన్యమివ్వాలనే నాలుగో సూత్రంతో కరవు రహిత ఆంధ్రప్రదేశ్కు శ్రీకారం చుడుతున్నామని వెల్లడించారు. రైతుకు వ్యవసాయ ఖర్చులు తగ్గించి సాంకేతికత పెంచి, గౌరవంగా జీవించేలా చేసేందుకు వ్యవసాయానికి సాంకేతికతను అనుసంధానిస్తూ ఆరో సూత్రంగా విజన్లో చేర్చామని చంద్రబాబు వివరించారు.

### ఏపీ దశ దిశను మార్చుతుంది

స్వర్ణాంధ్ర విజన్ 2047 రాష్ట్ర దశ దిశను మారుస్తుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ప్రజల తలరాతల్ని, భావితరాల భవిష్యత్తును మార్చే డాక్యుమెంట్ ఆవిష్కరణ సరికొత్త చరిత్రకు నాందిపలికారని అన్నారు. రాష్ట్రంలో విధ్వంసం నాడు ఊహించిన దానికంటే ఎక్కువ జరిగిందని నేడు పని చేస్తుంటే తెలుస్తోందని అన్నారు. పరిపాలన ప్రారంభించిన 6 నెలల్లోనే విజన్ డాక్యుమెంట్ రూపొందించి దేశానికి అంకితం చేశామంటే, అది ప్రజల పట్ల తమకున్న బాధ్యతకు నిదర్శనమని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు.

### ప్రపంచంలోనే తెలుగుజాతి నెంబర్ వన్

తెలుగుజాతి ప్రపంచంలోనే నెంబర్ 1గా, ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రగామిగా నిలవాలనే సంకల్పంతో ముందుకెళుతున్నామన్నారు. నేడు 3 వేల డాలర్లకంటే తక్కువగా ఉన్న తలసరి ఆదాయం 2047 నాటికి 42 వేల డాలర్లకు పెరగాలన్నది లక్ష్యమని తెలిపారు. విజన్ డాక్యుమెంట్ కోసం 17 లక్షల మంది ప్రజలు తమ ఆలోచనలు పంచుకున్నారన్నారు. సంస్కరణలు ద్వారానే ప్రజల జీవితాల్లో మార్పులు తీసుకురాగలమని చంద్రబాబు అభిప్రాయపడ్డారు.

### విద్యార్థులతో ముఖాముఖి

స్వచ్ఛాంధ్ర అంటే స్వచ్ఛమైన ఆలోచనలు ఉండాలంటూ స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ కార్యక్రమం స్టాల్స్ వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు ఛలోక్తులు విసిరారు. పరీక్షలకు ఎలా సిద్ధమవుతున్నారంటూ విద్యార్థులతో సీఎం ముచ్చటించారు. మహిళా రైతులతో ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ముఖాముఖి మాట్లాడారు. మహిళా ఆర్థికాభివృద్ధికి అందుతున్న తోడ్పాటుపై నేతలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆక్వా ఉత్పత్తుల రవాణాలో ఇబ్బందులు పరిష్కరించాలని ఆక్వా రైతులు కోరారు. మహిళా ఆర్థికాభివృద్ధికి ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటామని డ్వాక్రా మహిళ సుహాసిని అన్నారు. 2047 నాటికి ఏపీ దేశంలోనే అగ్రస్థానంలో నిలవాలని ఇంటర్మీడియట్ విద్యార్థిని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విజన్ స్వర్ణాంధ్ర 2047పై ప్రత్యేక వీడియో విడుదల చేశారు.

# ప్రయాగ అనేది అడుగడుగునా పవిత్ర స్థలాలు, పుణ్య క్షేత్రాలు - పిఎం

న్యూఢిల్లీ, డిసెంబర్ 13:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు ఉత్తర్ ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో దాదాపు రూ. 5500 కోట్ల విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు మరియు ప్రారంభించారు. సమావేశాన్ని ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రధాన మంత్రి ప్రయాగ్‌రాజ్, సంగం యొక్క పుణ్యభూమికి భక్తితో నమస్కరించారు మరియు మహాకుంభానికి హాజరైన సాధువులు మరియు సాధువులకు తన నివాళులర్పించారు. తమ కృషి మరియు అంకితభావంతో మహాకుంభ్‌ను విజయవంతం చేసిన ఉద్యోగులు, శ్రామిక్‌లు మరియు సఫాయి కర్మచారులకు శ్రీ మోదీ కృతజ్ఞతలు తెలిపారు. మహాకుంభం యొక్క అద్భుతమైన స్థాయి మరియు పరిమాణాన్ని ప్రతిబింబిస్తూ, 45 రోజుల పాటు జరిగే మహాయజ్ఞానికి ప్రతిరోజూ లక్షలాది మంది భక్తులను స్వాగతించే ప్రపంచంలోనే అతిపెద్ద సమావేశాలలో ఇదొకటి అని మరియు ఈ సందర్భంగా ఒక సరికొత్త నగరం ఏర్పాటు చేయబడిందని ప్రధాన మంత్రి అన్నారు. . "ప్రయాగ్‌రాజ్ భూమిపై కొత్త చరిత్ర లిఖించబడుతోంది", అని ప్రధాన మంత్రి ఉద్ఘాటించారు. వచ్చే ఏడాది జరిగే మహాకుంభ్ నిర్వహణ దేశ ఆధ్యాత్మిక, సాంస్కృతిక గుర్తింపును కొత్త శిఖరాలకు తీసుకెళ్తుందని, అలాంటి ఐక్యతా 'మహాయజ్ఞం' ప్రపంచ వ్యాప్తంగా చర్చనీయాంశమవుతుందని ప్రధాని నొక్కి చెప్పారు. మహాకుంభాన్ని విజయవంతంగా నిర్వహించాలని ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

భారతదేశం పుణ్యక్షేత్రాలు మరియు తీర్థయాత్రల భూమి" అని శ్రీ మోదీ ఉద్ఘాటించారు. ఇది గంగా, యమున, సరస్వతి, కావేరి, నర్మద వంటి అనేక నదుల భూమి అని ఆయన అన్నారు. ప్రయాగ సంగమం, సేకరణ, సభ, కలయిక, ప్రభావం మరియు ఈ నదుల పవిత్ర ప్రవాహం యొక్క శక్తి, అనేక పుణ్యక్షేత్రాల ప్రాముఖ్యత మరియు వాటి గొప్పతనాన్ని వర్ణించిన ప్రధాన మంత్రి, ప్రయాగ కేవలం మూడు నదుల సంగమం మాత్రమే కాదని అన్నారు. అంతకంటే ఎక్కువ. ప్రాముఖ్యాన్ని వివరిస్తూ, సూర్యుడు మకరుని గృహంలోకి ప్రవేశించే పుణ్యకాలమని, అప్పుడు అన్ని దివ్యశక్తులు, అమృతం, ఋషులు మరియు సాధువులు ప్రయాగలోకి దిగుతారని ప్రయాగ గురించి చెప్పబడిందని ఆయన వ్యాఖ్యానించారు. పురాణాలు అసంపూర్ణంగా మిగిలిపోతాయని, అలాంటి ప్రదేశం ప్రయాగ ఒకటి అని ఆయన అన్నారు. వేదాల శ్లోకాలలో ప్రశంసించబడిన అటువంటి ప్రదేశం ప్రయాగ అని ఆయన పేర్కొన్నారు.

"ప్రయాగ అనేది అడుగడుగునా పవిత్ర స్థలాలు మరియు పుణ్యక్షేత్రాలు ఉన్న ప్రదేశం" అని శ్రీ మోదీ ఉద్ఘాటించారు. ప్రయాగ్‌రాజ్ యొక్క సాంస్కృతిక మరియు ఆధ్యాత్మిక ప్రాముఖ్యతపై వెలుగునిస్తూ, ప్రధాన మంత్రి సంస్కృత శ్లోకాన్ని పఠిస్తూ, "త్రివేణి ప్రభావం, వేణిమాధవ్ వైభవం, సోమేశ్వరుని ఆశీస్సులు, ఋషి భరద్వాజుని తపస్సు చేసిన భూమి, ప్రత్యేక స్థలం. లార్డ్ నాగరాజ్ వాసు జీ, అక్షయవత్ యొక్క అమరత్వం మరియు భగవంతుని దయ - ఇది మా తీర్థరాజ్ ప్రయాగను చేస్తుంది. ప్రయాగ్‌రాజ్ అంటే 'ధర్మం', 'అర్థం', 'కామ' మరియు 'మోక్షం' అనే నాలుగు అంశాలు అందుబాటులో ఉండే ప్రదేశం అని ఆయన వివరించారు. "ప్రయాగ్‌రాజ్ ఒక భౌగోళిక భూమి మాత్రమే కాదు, ఆధ్యాత్మికతను అనుభవించే ప్రదేశం"

ప్రయాగ్‌రాజ్‌ని సందర్శించినందుకు పౌరులకు కృతజ్ఞతలు తెలుపుతూ ప్రధాన మంత్రి అన్నారు. గత కుంభం సందర్భంగా సంగమంలో పవిత్ర స్నానం చేసిన విషయాన్ని గుర్తుచేసుకున్న ఆయన, ఈరోజు అవకాశం లభించిందని పేర్కొన్నారు. అంతకుముందు రోజు హనుమాన్ మందిర్ మరియు అక్షయవత్ వద్ద తన దర్శనం మరియు పూజ గురించి మాట్లాడుతూ, భక్తులకు సులభంగా చేరుకోవడానికి హనుమాన్ కారిడార్ మరియు అక్షయవత్ కారిడార్ అభివృద్ధి గురించి ప్రధాన మంత్రి తెలియజేసారు మరియు సరస్వతి కూప్ యొక్క పునరాభివృద్ధి ప్రాజెక్ట్ గురించి కూడా అడిగి తెలుసుకున్నారు. నేటి వేల కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీ మోదీ పౌరులను అభినందించారు.

"మహా కుంభం అనేది మన విశ్వాసం, ఆధ్యాత్మికత మరియు సంస్కృతి యొక్క దైవిక పండుగ యొక్క మన వారసత్వానికి ప్రాతినిధ్యం వహించే సజీవ గుర్తింపు" అని శ్రీ మోదీ ఉద్ఘాటించారు. ప్రతిసారీ, ఈ మెగా ఈవెంట్ మతం, జ్ఞానం, భక్తి మరియు కళల యొక్క దైవిక సమావేశానికి ప్రతీక అని ఆయన అన్నారు. సంస్కృత శ్లోకాన్ని పఠిస్తూ, సంగంలో పవిత్ర స్నానం చేయడం కోట్లాది పుణ్యక్షేత్రాలను సందర్శించడంతో సమానమని ప్రధాని వివరించారు. పవిత్ర స్నానం చేసే వ్యక్తి తన పాపాలన్నింటినీ తొలగిస్తాడని ఆయన అన్నారు. వివిధ చక్రవర్తులు మరియు రాజ్యాలు పాలించినప్పటికీ లేదా బ్రిటీష్ వారి నిరంకుశ పాలనలో కూడా ఈ శాశ్వతమైన విశ్వాస ప్రవాహం ఎప్పుడూ ఆగలేదని మరియు కుంభం ఎటువంటి బాహ్య శక్తులచే నడపబడకపోవడమే దీనికి ప్రధాన కారణమని ప్రధాన మంత్రి వ్యాఖ్యానించారు. కుంభం మనిషి యొక్క అంతర్గత ఆత్మ యొక్క స్పృహకు ప్రాతినిధ్యం వహిస్తుందని, లోపల నుండి వచ్చే స్పృహ మరియు భారతదేశంలోని ప్రతి మూల నుండి ప్రజలను సంగం ఒడ్డుకు ఆకర్షిస్తుంది. గ్రామాలు, పట్టణాల నుంచి వచ్చిన ప్రజలు అని ఆయన అన్నారు నగరాలు ప్రయాగ్‌రాజ్ వైపు బయలుదేరాయి మరియు అటువంటి సమ్మేళనం మరియు సామూహిక జనసమూహం మరెక్కడా చాలా అరుదుగా కనిపిస్తుంది. ఒక వ్యక్తి మహాకుంభానికి వచ్చిన తర్వాత, సాధువులు, ఋషులు, జ్ఞానులు లేదా సాధారణ ప్రజలు అందరూ ఒక్కటి అవుతారని మరియు కుల మరియు వర్గాల భేదాలు అంతం అవుతాయని శ్రీ మోదీ అన్నారు. ఒక లక్ష్యం మరియు ఒక ఆలోచనతో కోట్లాది మంది ప్రజలు కనెక్ట్ అవుతారని ఆయన అన్నారు. ఈసారి మహాకుంభ్ సందర్భంగా వివిధ భాషలు, కులాలు, విశ్వాసాలు ఉన్న వివిధ రాష్ట్రాల నుంచి కోట్లాది మంది ప్రజలు సంగమానికి తరలివచ్చి ఐక్యంగా ఉంటారని ప్రధాని వ్యాఖ్యానించారు. మహా కుంభం ఐక్యత యొక్క మహాయజ్ఞం అని తన నమ్మకం అని, ఇక్కడ ప్రతి రకమైన వివక్షను త్యాగం చేస్తారు మరియు ఇక్కడ సంగమంలో స్నానం చేసే ప్రతి భారతీయుడు ఏక్ భారత్, శ్రేష్ట భారత్ యొక్క అందమైన చిత్రాన్ని సూచిస్తారని ఆయన అన్నారు. భారతదేశ సాంస్కృతిక మరియు ఆధ్యాత్మిక సంప్రదాయంలో కుంభం యొక్క ప్రాముఖ్యతను శ్రీ మోదీ నొక్కిచెప్పారు, క్లిష్టమైన జాతీయ సమస్యలు మరియు సవాళ్లపై సాధువుల మధ్య లోతైన చర్చలకు ఇది ఎల్లప్పుడూ ఒక వేదికగా ఎలా ఉందో హైలైట్ చేశారు. గతంలో ఆధునిక కమ్యూనికేషన్ మార్గాలు లేనప్పుడు, సాధువులు మరియు పండితులు దేశ సంక్షేమం గురించి చర్చించడానికి మరియు వర్తమాన మరియు భవిష్యత్తు సవాళ్లపై చర్చించడానికి, తద్వారా దేశానికి కొత్త దిశను మరియు శక్తిని అందించే ముఖ్యమైన సామాజిక మార్పులకు కుంభం పునాదిగా మారిందని ఆయన అన్నారు. ఆలోచన ప్రక్రియ.ఈ రోజు కూడా, కుంభ్ అటువంటి చర్చలు కొనసాగే వేదికగా దాని ప్రాముఖ్యతను నిలుపుకుంది, దేశమంతటా సానుకూల సందేశాలను పంపుతుంది మరియు జాతీయ సంక్షేమంపై సామూహిక ఆలోచనను ప్రేరేపిస్తుంది. ఈ సమావేశాల పేర్లు, మైలురాళ్ళు మరియు మార్గాలు మారవచ్చు అయినప్పటికీ, ఉద్దేశ్యం మరియు ప్రయాణం ఒకేలా ఉంటాయని ప్రధాన మంత్రి అన్నారు.

# మహిళ సాధికారత దివ్యాంగుల జీవనోపాధి- స్వయం ఉపాధి

## -మాతృ దేవోభవ- సంఘమిత్ర అవగాహన కార్యక్రమంలో ఎమ్. ఎస్. ఎమ్.ఈ లలిత



మేడ్చల్ డిసెంబర్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); మాతృ దేవోభవ సత్సంగ్ అల్ ఇండియా సంఘ మిత్ర అసోసియేషన్ ఫర్ ఫిజికలీ చాలెంజెడ్ సంస్థల అధ్వర్యంలో మహిళా సాధికారత దివ్యంగులా జీవనోపాధి - స్వయం ఉపాధి అవగాహన కార్యక్రమాన్ని శ్రీరామలింగేస్వర కాలనీ కుందనపల్లి కీసర మండలం మాతృ దేవోభవ - సంఘమిత్ర బ్రాంచ్ కార్యాలయం లో జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలంగాణ ఎమ్. ఎస్. ఎమ్.ఈ, సోషల్ జస్టస్ ఉమెన్ ఎం పవర్ మెంట్, వైస్ ప్రెసిడెంట్, లలిత విచ్చేసిన ప్రారంబించారు.వివిధ రకాల స్వయం ఉపాధి పథకాలను మహిళలకు దివ్యాంగులకు వివరించారు, మాతృ దేవోభవ ఫౌండర్ కేబీ శ్రీధర్ మాట్లాడుతూ మా సంస్థ మహిళల సాధికారత కు సహాయమందిస్తుంది అన్నారు ప్రధాన కార్య దర్శి డా.ఉదయ లక్ష్మి ఈ పథకాలన్ని ఎక్కువగా దివ్యంగులకు మహిళలకు జీవితంలో స్వయం సమృద్ధి సాధించడానికి ఎంతో తోడ్పడుతాయి అన్నారు,దమయిగుడెం కౌన్సిలర్శ్రీ కాలనీ ప్రెసిడెంట్ రెడ్డి గారు తన వంతు సాయం అదిస్త అన్నారు. జాతీయ కార్యదర్శి అవుల అల్లజీ తన తోడపాటుని మహిళ సభ్యులందరికి అందిస్తామన్నారు మరియు ఎస్.బి.ఐ. బ్యాంకర్స్ జ్యోతి, నాగరాజు గారు,సరిత, లక్ష్మి, సంధ్య ,పద్మిని పాల్గొన్నారు.

# ప్రజలకు తమ శక్తి తెలిసింది

**-గతంలో గట్టిగా అడగలేదు**
**-అందుకే ఇన్నీ సమస్యలు**
**-విజన్ స్వర్ణాంధ్ర మహా సంకల్పం**
**-అప్పట్లో విజన్ 2020 అర్థం కాలేదు**
**-సైబరాబాద్ చీఫ్ ఆర్కిటెక్ట్ చంద్రబాబే**
**-విజయవాడ సభలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్**

అమరావతి, డిసెంబర్ 13:ఉన్నతాధికారులంటే ప్రజలకు పాలకులకు మధ్య అనుసంధానకర్తలు అని, గత అయిదేళ్లలో ఒక్క ఉన్నతాధికారైనా గట్టిగా చెప్పి ఉంటే ఈనాడు ఇన్ని సమస్యలు వచ్చేవి కాదని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో స్వర్ణాంధ్ర విజన్-2047 ఆవిష్కరణ కార్యక్రమంలో పవన్ మాట్లాడుతూ.. ఎంతో అనుభవంతో ముఖ్యమంత్రి రూపొందించిన విజన్ డాక్యుమెంట్‌ను సమర్థంగా అమలు చేయాలన్నారు. ముఖ్యమంత్రి రూపొందించిన విజన్ డాక్యుమెంట్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ఉన్నతాధికారులదే అని వెల్లడించారు. దయచేసి



గత ప్రభుత్వంలో మాదిరిగా భయపడుతూ రాజీపడొద్దని తెలిపారు. ప్రజలు కూడా తమ శక్తిని తాము తెలుసుకుని ఎన్నికల్లో గట్టి తీర్పు చెప్పారన్నారు. ప్రజా భాగస్వామ్యంతోనే అధికారులతో గట్టిగా పని చేయించగలమని అన్నారు. ఎన్నికలప్పుడు కనబరిచిన బాధ్యతను కొనసాగించాలని పవన్ అన్నారు. నా ముక్కు సూటితనంతో రాష్ట్రానికి మంచే జరగాలి అని అన్నారు.

**చంద్రబాబుపై ప్రశంసల జల్లు**

ప్రజల జీవితాలు బాగుపడాలంటే సరైన సారథ్యం వహించే మహానాయకుడు సీఎం చంద్రబాబు అని ఉపముఖ్యమంత్రి అన్నారు. విజన్ స్వర్ణాంధ్ర డాక్యుమెంట్ కోట్లాది మంది కలలను సాకారం చేసే మహాసంకల్పమన్నారు. పార్టీ పెట్టి తాను నలిగిన తర్వాతే చంద్రబాబు విలువేంటో మరింత తెలిసి ఆయనపై అపార గౌరవం పెరిగిందని చెప్పుకొచ్చారు. పార్టీ నడపటం అంటే ఆత్మహత్యా సదృశ్యంతో సమానమన్నారు. ప్రతీ ఒక్కరికీ దిక్సూచీ అవసరమన్నారు. విజన్ 2020 తన స్థాయికి అర్థం కాలేదని తెలిపారు. ఫలితాలతో విజన్ 2020 అర్థమైందన్నారు. నాడు రాళ్లు రప్పలు చూసిన ప్రాంతంలో చంద్రబాబు సైబర్ సిటీ మహానగరాన్ని చూశారన్నారు. లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్న సైబరాబాద్ రూపకర్త, శిల్పి, చీఫ్ ఆర్కిటెక్ట్ చంద్రబాబే అంటూ కొనియాడారు. ఎంతో కష్టపడి కట్టిన ట్విన్ టవర్స్‌ను ఉగ్రవాదులు ఒక పూటలోనే కూల్చేశారని.. నిర్మాణం విలువ తెలియని గత పాలకులూ ఇదే మాదిరి వ్యవహరించారన్నారు. చంద్రబాబు ఓపికను ఎన్నిసార్లు మెచ్చుకున్నా సరిపోదు, మేం మా కోసం కలలు కంటే ఆయన ప్రజల కోసం కలలు కంటున్నారు. అలాంటి అనుభవజ్ఞుడి వద్ద పనిచేయటం ఎంతో గర్వంగా ఉంది అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెల్లడించారు.

# ట్యూనా చేపల ఎగుమతి

న్యూఢిల్లీ, డిసెంబర్ 13:29. 10.2024న ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన (ఖఓఓజ) కింద అండమాన్ మరియు నికోబార్ దీవులలోని ట్యూనా క్లస్టర్‌ను ఫిషరీస్ శాఖ (ఆనీఈ), ఫిషరీస్, పశు సంవర్ధక ఉ పాడి పరిశ్రమ మంత్రిత్వ శాఖ (ఓనీఈంఉఊఉఆ), భారత ప్రభుత్వం (ఉనీఎ) 29.10.2024న తెలియజేసింది. . అండమాన్ మరియు నికోబార్ దీవుల ఫిషరీస్ మరియు ఆక్వాకల్చర్ రంగంలో పెట్టుబడి అవకాశాలను ప్రదర్శించడానికి ఆనీఈ, ఉనీఎ, అండమాన్ ఉ నికోబార్ దీవుల అడ్మినిస్ట్రేషన్‌తో సంయుక్తంగా 14.11.2024న స్వరాజ్ ద్వీప్‌లో పెట్టుబడిదారుల సమావేశాన్ని నిర్వహించింది. వాణిజ్య ఉ పరిశ్రమల మంత్రిత్వ శాఖ మెరైన్ ప్రొడక్ట్స్ ఎక్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఓఖఇఆం), ద్వీపాలలో ఉపయోగించబడని సామర్థ్యాన్ని వెలికితీసేందుకు, వాటాదారులతో సంప్రదించి ద్వీపం భూభాగం నుండి నేరుగా మత్స్య ఎగుమతిని ప్రోత్సహించడానికి కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసినట్లు సమాచారం. , విలువ గొలుసులో ఇప్పటికే ఉన్న ఖాళీలను పరిష్కరించడం. ఓఖఇఆం దీవుల నుండి మత్స్య వ్యాపారాన్ని సులభతరం చేయడానికి అండమాన్ ఉ నికోబార్ దీవులలో డెస్క్ కార్యాలయాన్ని ప్రారంభించింది. మత్స్యకారులకు ఆన్‌బోర్డ్ ట్యూనా హ్యాండ్లింగ్ శిక్షణ కోసం ఓఖఇఆం ద్వీపాలలో బోట్‌ల సమూహాన్ని కూడా గుర్తించింది. అండమాన్ మరియు నికోబార్ అడ్మినిస్ట్రేషన్ ద్వీపాలు ట్యూనా జీవవైవిధ్యంతో సమృద్ధిగా ఉన్నాయని తెలియజేసింది, ఎల్లోఫిన్ ట్యూనా, స్కిప్‌జాక్ ట్యూనా మరియు బిగేయ్ ట్యూనాతో సహా సముద్రపు అలాగే నెరిటిక్ జాతులు ఉన్నాయి. అండమాన్ మరియు నికోబార్ దీవులలో ఓషియానిక్ ట్యూనా మరియు నెరిటిక్ ట్యూనా యొక్క మొత్తం సంభావ్య దిగుబడి 64,500 మెట్రిక్ టన్నులు. ప్రస్తుత పంట సంభావ్యత కంటే చాలా తక్కువగా ఉంది, ఈ రంగంలో వృద్ధికి గణనీయమైన ఉపయోగించబడని సామర్థ్యాన్ని చూపుతోంది.


**ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం**
ఆధ్వర్యంలో

**సోమేపల్లి సాహితీ సౌరభం**



15 డిసెంబర్ 2024, ఆదివారం
కాటన్ అసోసియేషన్ హాల్, లక్ష్మీపురం, గుంటూరు.

రమ్యభారతి

ఉదయం 9.30 గంటలకు
సోమేపల్లి వెంకటసుబ్బయ్య స్మారక సంచిక ఆవిష్కరణ
అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ జాతీయ అధ్యక్షులు, అరసం
ముఖ్య అతిథి, ఆవిష్కర్త డా. పాపినేని శివశంకర్ కేంద్ర సాహిత్య అకాడెమి అవార్డు గ్రహీత
ఆత్మీయ అతిథులు ఐ. రమేష్ బాబు వైద్యులు
షేక్ ఇస్మాయిల్ డిప్యూటీ కలెక్టర్ (రి.)
మానుకొండ ఉపేంద్ర రావు అడ్వకేట్
తోటకూర వేంకటనారాయణ రచయిత

ఉదయం 11 గంటలకు
సోమేపల్లి సాహిత్య సదస్సు
అధ్యక్షులు వెలువోలు నాగరాజ్యలక్ష్మి కవి, రచయిత్రి
వచన కవిత్వం డా. సుంకర గోపాల్ కవి, విమర్శకులు
నానీలు కె.జె.రమేష్ కవి, రచయిత

ఉదయం 12.15 గంటలకు
నానా రచన 'నా.. నానీలు' ఆవిష్కరణ
అధ్యక్షులు షేక్ కాసింబి కవి, రచయిత్రి
ఆవిష్కర్త డా. సి. భవానిదేవి అధ్యక్షులు, ఆం.ప్ర. రచయితల సంఘం
స్వీకర్త సోమేపల్లి విజయలక్ష్మి
సమీక్ష రాచమళ్ళ ఉపేందర్ కవి, రచయిత
స్పందన నానా కవి

మధ్యాహ్నం 1.15 గంటలకు భోజన విరామం

మధ్యాహ్నం 2.30 గంటల నుండి



రమ్యభారతి ఆధ్వర్యంలో
చిన్న కథలకు
**15వ సోమేపల్లి సాహితీ పురస్కారాలు**

అధ్యక్షులు
పొన్నూరు వెంకటశ్రీనివాసులు
అధ్యక్షులు, ప్రకాశం జిల్లా రచయితల సంఘం
ముఖ్య అతిథి
కాట్రగడ్డ దయానంద్
ప్రముఖ రచయిత
న్యాయ నిర్ణేత: విహారి గారు

సభలో 'ప్రాతఃస్మరణీయులు' పుస్తకావిష్కరణ వుంటుంది

ఆహ్వాన కమిటీ
చలపాక ప్రకాష్ • ఎస్.ఎం. సుభాని • బొమ్ము ఉమామహేశ్వరరెడ్డి
నానా • శర్మ సి.హెచ్ • కోపూరి పుష్పాదేవి • శ్రీ వశిష్ఠ


# అల్లు అర్జున్‌కు అండగా జగన్ ..
# అరెస్ట్‌ను ఖండించిన మాజీ సీఎం



అమరావతి, డిసెంబర్ 13: సినీ నటుడు అల్లు అర్జున్ ను పోలీసులు అరెస్ట్ ను ఎపి మాజీ ముఖ్యమంత్రి,వైసిపి అధినేత జగన్ ఖండించారు.. ఈ మేరకు ఆయన ట్విట్ చేశారు. హైదరాబాద్ సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో ఒక మహిళ ప్రాణాలు కోల్పోవడం వల్ల ఆ కుటుంబానికి జరిగిన నష్టం ఎవ్వరూ తీర్చలేనిదన్నారు. అదే సమయంలో దీనిపై అల్లు అర్జున్ తన విచారాన్ని వ్యక్తంచేసి, ఆ కుటుంబానికి అండగా ఉంటానంటూ బాధ్యతాయుతంగా వ్యవహరించారని గుర్తు చేశారు. . అయితే ఈ ఘటనకు నేరుగా అతడ్ని బాధ్యుడ్ని చేయడం ఎంతవరకు సమంజసం? అని ప్రశ్నించారు. తొక్కిసలాట ఘటనలో తన ప్రమేయం లేకపోయినా అర్జున్‌పై క్రిమినల్ కేసులు బనాయించి, అరెస్టు చేయడం సమ్మతంకాదని అన్నారు..

# స్వర్ణాంధ్ర విజన్-2047 డాక్యుమెంట్ .. విడుదల చేసిన చంద్రబాబు



అమరావతి, డిసెంబర్ 13:స్వర్ణాంధ్ర విజన్-2047 కార్యక్రమానికి విజయవాడ నగరం వేదిక అయింది. శుక్రవారం ఇందిరా గాంధీ స్టేడియంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు, ముఖ్య అధికారులు పాల్గొన్నారు. పెద్దఎత్తున నిర్వహించే ఈ కార్యక్రమానికి కృష్ణా, గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల నుంచి దాదాపు 25 వేల మంది హాజరయ్యారు. అంతకుముందు ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం లో స్వర్ణాంధ్ర ఏ 2047 పై ఏర్పాటు చేసిన స్టాల్‌లను సీఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, మంత్రులు సందర్శించారు.

# సర్వేలో తప్పిదాలకు తావివ్వొద్దు

మెదక్, డిసెంబర్ 13:సర్వే ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో తప్పిదా లకు తావివ్వొద్దని, అర్హులకు లబ్ది చేకూరేలా యా ప్లో వివరాలను నమోదు చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. చిన్న శంకరం పేట మండల పరిధిలో మాందాపూర్ గ్రామంలో కొన్నసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే. యాప్ వివరాల నమోదు ప్రక్రియను కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్న 469 గ్రామపంచాయతీలలో నాలుగు మున్సిపాలిటీలలోగల 75 వార్డులలోఇందిరమ్మ ఇండ్ల సర్వే అత్యంత పారదర్శకంగా కొనసాగుతుందని మొదటి విడతగా నియోజకవర్గానికి 3,500 ఇండ్ల చొప్పున మంజూరు చేయడం జరుగుతుందని, విడతల వారీగా ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని చెప్పారు. శిథిలావస్థకు చేరిన, పురాతన ఇళ్లలో నివాసముంటున్న వారు కొత్త ఇళ్లను నిర్మిం చుకునేందుకు వస్తే వారి వివరాలను సైతం యాప్లో పొందుపర్చాలని సూచించారు. ఒక్కో దరఖాస్తుదారుని వివరాలను నమోదు చేసేందుకు ఎంత సమయం పడుతోంది. రోజుకు సగటున ఎన్ని కుటుంబాల వివరాలను నమోదు చేస్తు న్నారు, సర్వే సందర్భంగా క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయని కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ఇప్పటి వరకు ఎంతమంది వివరాలు సేకరించారు. ఆన్లైన్లో ఎన్ని అప్లోడ్ చేశారని అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ ప్రక్రియలో భాగంగా సర్వే వేగవంతం అయ్యేందుకు..సంబంధిత పత్రాలను దరఖాస్తుదారులు అందుబాటులో ఉంచుకోవాలని కోరారు. కలె క్టర్ వెంట మండల అభివృద్ధి అధికారి దామోదర్ పంచాయతి సెక్రటరీ, కుమార్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కర్టెన్ రైజర్ - నిర్దేశక్ యొక్క కమీషన్ ది సెకండ్ షిప్ ఆఫ్ సర్వే వెసెల్ (పెద్ద) ప్రాజెక్ట్

న్యూఢిల్లీ, డిసెంబర్ 13:భారత నావికాదళం తన తాజా సర్వే షిప్ నిర్దేశక్‌ను విశాఖపట్నంలోని నావల్ డాక్‌యార్డ్‌లో 18 డిసెంబర్ 24న కమీషన్ చేయడానికి సిద్ధంగా ఉంది. ఈ వేడుకకు గౌరవనీయ రక్ష రాజ్య మంత్రి శ్రీ సంజయ్ సేథ్ ముఖ్య అతిథిగా అధ్యక్షత వహిస్తారు. ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్-ఇన్-చీఫ్, ఈస్టర్న్ నేవల్ కమాండ్ ఈ వేడుకను నిర్వహిస్తారు మరియు సీనియర్ నావికా అధికారులు మరియు GRSE ప్రతినిధులతో సహా విశిష్ట అతిథులు హాజరవుతారు.

GRSE కోల్‌కతాలో నిర్మించిన ఈ ఓడ, 80% పైగా స్వదేశీ కంటెంట్‌ను కలిగి ఉంది, ఓడ రూపకల్పన మరియు నిర్మాణంలో భారతదేశ నైపుణ్యం ఉ ఆత్మనిర్భర్త వైపు భారత నౌకాదళం దృష్టిని పునరుద్ఘాటిస్తుంది. సుమారు 3800 టన్నుల స్థానభ్రంశం కలిగిన 110 మీటర్ల పొడవు గల ఈ నౌక రెండు డీజిల్ ఇంజన్ల ద్వారా శక్తిని పొందుతుంది మరియు అత్యాధునిక హైడ్రోగ్రాఫిక్ మరియు ఓషనోగ్రాఫిక్ సర్వే సామగ్రిని కలిగి ఉంది.

నిర్దేశక్, సర్వే వెసెల్ (పెద్ద) ప్రాజెక్ట్ యొక్క రెండవ నౌక, హైడ్రోగ్రాఫిక్ సర్వేలను నిర్వహించడానికి, నావిగేషన్‌లో సహాయం చేయడానికి మరియు సముద్ర కార్యకలాపాలకు మద్దతు ఇవ్వడానికి రూపొందించబడింది. ఇది 19 డిసెంబర్ 2014న ఉపసంహరించబడే వరకు 32 సంవత్సరాల పాటు భారత నావికాదళానికి ప్రత్యేక సేవలందించిన పూర్వపు నిర్దేశక్ యొక్క పునర్జన్మను సూచిస్తుంది.

సముద్రంలో 25 రోజులకు పైగా ఓర్పు మరియు గరిష్ఠ వేగం 18 నాట్లకు మించి, ఎపొ నిర్దేశక్ భారతదేశ సముద్ర సామర్థ్యాలను మెరుగుపరచడానికి సిద్ధంగా ఉంది. దేశం యొక్క జలాలను మ్యాపింగ్ చేయడంలో మరియు దాని విదేశీ సహకార సర్వేల ద్వారా హిందూ మహాసముద్ర ప్రాంతంలో భారతదేశం యొక్క వ్యూహాత్మక ఉనికిని బలోపేతం చేయడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది.

# టిపిసిసి లేబర్ సెల్ నూతన నియామకాలు



హైదరాబాద్ డిసెంబర్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ (టి పి సి సి) లేబర్ సెల్ చైర్మన్ ఆర్. ప్రకాష్ గౌడ్ శుక్రవారం టీపీసీసీ లేబర్ సెల్ చైర్మన్ ఆర్. ప్రకాష్ గౌడ్ అధ్యక్షతన గాంధీభవన్ లో టి పి సి సి లేబర్ సెల్ సమావేశం జరిగింది.

ఈ సందర్భగా నూతన లేబర్ సెల్ నియామకాలు చేపట్టడం జరిగింది. లేబర్ సెల్ వైస్ చైర్మన్ గా నల్ల సంజీవరెడ్డి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా సప్పిడి భాస్కర్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు గా గోకర్ల లక్ష్మీనారాయణ, అయిల శ్రీధర్ గౌడ్ లకు చైర్మన్ ఆర్ ప్రకాష్ గౌడ్ నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో లేబర్ సెల్ ప్రధాన కార్యదర్శి ఆర్ సుజిత్ గాంధీ, కె చంద్రయ్య గౌడ్, ఐ ఎన్ టి యు సి మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గా సింగ్, వీరేందర్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు

# భారత నావికాదళం లింగాల సెన్సిటిజేషన్ మరియు వర్క్‌ప్లేస్‌లో లైంగిక వేధింపుల నివారణపై వర్క్‌షాప్

న్యూఢిల్లీ, డిసెంబర్ 13:సమగ్రతను పెంపొందించడం మరియు లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడం కోసం డైరెక్టరేట్ ఆఫ్ సివిలియన్ పర్సనల్, నేవల్ హెడ్‌క్వార్టర్స్ 12 డిసెంబర్ 24న న్యూ ఢిల్లీలోని నౌ సేనా భవన్ ఆడిటోరియంలో నావికా సివిలియన్‌ల కోసం 'జెండర్ సెన్సిటైజేషన్' మరియు 'వర్క్ ప్లేస్‌లో లైంగిక వేధింపుల నివారణ' అనే అంశంపై వర్క్‌షాప్‌ను నిర్వహించాయి.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సర్జన్ వైస్ అడ్మిరల్ ఆర్తి సారిన్, డైరెక్టర్ జనరల్ ఆర్మ్‌డ్ ఫోర్సెస్ మెడికల్ సర్వీసెస్ (ఆఉంఈఓ) ప్రారంభించారు. తన ప్రధాన ప్రసంగంలో, వైస్ అడ్మిరల్ సారిన్ సమానమైన కార్యాలయాలను సృష్టించడంలో లింగ సున్నితత్వం యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు మరియు ఉద్యోగులందరికీ భద్రత మరియు గౌరవాన్ని నిర్ధారించడంలో వర్క్‌ప్లేస్ వద్ద లైంగిక వేధింపుల నిరోధక చట్టం, 2013 యొక్క కీలక పాత్రను నొక్కిచెప్పారు.

డాక్టర్ శశిబాలా, సీనియర్ ఫెలో, వి.వి.చే ఆకర్షణీయమైన సెషన్‌తో వర్క్‌షాప్ ప్రారంభమైంది. గిరి నేషనల్ లేబర్ ఇన్స్టిట్యూట్, నోయిడా. ఆమె లింగ సున్నితత్వం మరియు కార్యాలయంలో పరస్పర చర్యలను ప్రభావితం చేసే సామాజిక గతిశీలత యొక్క అంతర్దృష్టి విశ్లేషణను అందించింది. డాక్టర్ బాలా లైంగిక వేధింపుల నిరోధక చట్టం, 2013లోని నిబంధనలను కూడా విశదీకరించారు, సురక్షితమైన మరియు సమగ్రమైన కార్యాలయాన్ని పెంపొందించడంలో దాని ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు.

న్యూ ఢిల్లీలోని డిఫెన్స్ హెడ్‌క్వార్టర్స్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ తనుశ్రీ నిర్వహించిన రెండవ సెషన్‌లో నిజ జీవిత కేస్ స్టడీస్ మరియు ప్రాక్టికల్ దృశ్యాలు ఉన్నాయి. ఇంటరాక్టివ్ విధానం ద్వారా, పాల్గొనేవారు అర్థవంతమైన చర్చలలో నిమగ్నమై, లింగ-ఆధారిత సవాళ్లను ప్రతిబింబిస్తూ మరియు వివక్ష మరియు పక్షపాతాన్ని తొలగించడానికి పరిష్కారాలను అన్వేషించారు.

వాలెడిక్టరీ చిరునామాను అందించడం, రియర్ అడ్మిరల్ ఆదిత్య హర, ACOP (AC) లింగ సమానత్వాన్ని సమర్థించడం మరియు భద్రత, గౌరవం మరియు ఉత్పాదకత ద్వారా నిర్వచించబడిన కార్యాలయ వాతావరణాన్ని పెంపొందించడంలో భారత నావికాదళం యొక్క దృఢమైన నిబద్ధతను పునరుద్ఘాటించింది. వక్తలందరినీ ఆయన సత్కరించారు.

ఈ వర్క్‌షాప్‌లో అన్ని కమాండ్‌లు మరియు నేవల్ హెడ్‌క్వార్టర్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న నేవల్ సివిలియన్స్ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ చొరవ నేవీ సివిలియన్స్ 2024 సంవత్సరంలో కొనసాగుతున్న ప్రయత్నాలలో భాగంగా ఉంది, సంక్షేమ ఆధారిత, ప్రగతిశీల మరియు లింగ-సెన్సిటివ్ వర్క్‌ప్లేస్‌ను పెంపొందించడంలో దాని అంకితభావాన్ని బలోపేతం చేస్తుంది.

# సమీకృత చేపల పెంపకం బహు లాభదాయకం.. శాస్త్రవేత్త డా. శ్రీనివాస్ జఘీర్ దార్

అమరావతి, డిసెంబర్ 13:సమీకృత చేపల పెంపకం బహు లాభదాయకమని సెంట్రల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ ఎడ్యుకేషన్ (ముంబాయి) ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాస్ జఘీర్ దార్ అన్నారు. శుక్రవారం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా సర్వేపల్లి నియోజకవర్గం ముత్తుకూరు మండల కేంద్రం కాలేజ్ ఆఫ్ ఫిషరీస్ సైన్స్ ప్రాంగణంలోని సిల్వర్ జూబ్లీ మినీ ఆడిటోరియంలో సమీకృత చేపల పెంపకంపై (షెడ్యూల్ కులాల ఉప ప్రణాళిక కార్యక్రమం) రైతులకు అవగాహనతో పాటు, క్షేత్రస్థాయి ప్రదర్శన కార్యక్రమం జరిగింది.



సెంట్రల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ ఎడ్యుకేషన్, ఎఫ్ డబ్ల్యు ఎఫ్ ఎఫ్, కాలేజ్ ఆఫ్ ఫిషరీస్ సైన్స్, ఆంధ్రప్రదేశ్ ఫిషరీస్ యూనివర్సిటీ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించాయి. ఈ సందర్భంగా చేపలు-కోళ్ల పెంపకం, వరి సాగుతో పాటు వివిధ రకాల చేపలు, బాతులు, మొక్కల పెంపకం కార్యక్రమాల గురించి క్షేత్రస్థాయిలో సెంట్రల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ ఎడ్యుకేషన్ సీనియర్ శాస్త్రవేత్తలు డాక్టర్ మురళీధర్, డాక్టర్ షమ్నా, శోభ రావత్, విశ్రాంత అధికారి డాక్టర్ రామ్ మోహన్ రావు సంయుక్తంగా సమీకృత చేపల పెంపకంపై సమగ్రంగా రైతాంగానికి తెలియజేశారు.

తక్కువ ఖర్చు, అధిక దిగుబడి, పర్యావరణ పరిరక్షణ, యాజమాన్య పద్ధతులు, ఉపాధి రంగాలు, తదితర అంశాలపైన సూచనలు, సలహాలు ఇచ్చారు. అదేవిధంగా స్థానిక శాస్త్రవేత్తలు ఆనంద ప్రసాద్, అనుపమ కూడా సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డీన్ డాక్టర్ బాలసుబ్రమణియన్, ప్రొఫెసర్లు మాధవన్, ధనపాల్, తదితరులు పాల్గొన్నారు.

# సముద్ర వనరులపై మత్స్యకారులకు హక్కులు

న్యూఢిల్లీ, డిసెంబర్ 13:రాష్ట్రాలు/యుటిల ఫిషరీస్ డిపార్ట్‌మెంట్‌తో సంప్రదించి దేశంలోని మత్స్యకారుల జనాభాపై డేటా సంకలనం చేయబడింది మరియు దేశంలో మొత్తం 2,80,63,538 మంది మత్స్యకారులు ఉన్నారని అటువంటి డేటా వెల్లడించింది. రాష్ట్రాల వారీగా మత్స్యకారుల జనాభా వివరాలు అనుబంధం-1గా అందించబడ్డాయి.

అన్ని తీర ప్రాంత రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలు ఇప్పటికే 12 నాటికల్ మైళ్ల ప్రాదేశిక జలాల్లో చేపలు పట్టే కార్యకలాపాలను నియంత్రించేందుకు తమ సముద్ర చేపల నియంత్రణ చట్టాలు / సముద్ర చేపల వేట నిబంధనలను రూపొందించాయి.

ఈ ద్వారా తీరప్రాంత రాష్ట్రాలు/ మోటారు లేని మరియు మోటరైజ్డ్ ఫిషింగ్ బోట్‌లను ఉపయోగించే సాంప్రదాయ మత్స్యకారులు మాత్రమే చేపలు పట్టడానికి జోన్‌లు/సముద్ర ప్రాంతాలను కేటాయించారు,

వీటిలో మెకనైజ్డ్ ఫిషింగ్ ఓడలు చేపలు పట్టడానికి అనుమతించబడవు,

ఉదా., గుజరాత్ ప్రాంతాన్ని రిజర్వ్ చేసింది. తీరం నుండి 9 నాటికల్ మైళ్ల వరకు, గోవా 2.7 నాటికల్ మైళ్ల వరకు ప్రాంతాన్ని రిజర్వ్ చేసింది తీర రేఖ; కర్ణాటక తీరం నుండి 3.23 నాటికల్ మైళ్ల వరకు లేదా 4 ఫాథమ్స్ వరకు (ఏది దూరమైతే అది) సంప్రదాయ చేతిపనుల కోసం కేటాయించింది. తమిళనాడు మరియు ఒడిశా సాంప్రదాయ నాన్-మెకనైజ్డ్ బోట్‌ల కోసం 5 నాటికల్ మైళ్ల వరకు ప్రాంతాలను రిజర్వ్ చేశాయి మరియు ఆంధ్రప్రదేశ్ సంప్రదాయ చేతిపనుల కోసం తీరం నుండి 4.3 నాటికల్ మైళ్ల వరకు రిజర్వు చేసింది.

# తెలంగాణ సమగ్రశిక్షా ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేయాలి

- విధులు బహిష్కరించి..రిలే నిరాహార దీక్షలు..
- సమగ్రశిక్షా కాంట్రాక్టుఉద్యోగుల నిరవధికసమ్మె

ఖమ్మం, డిసెంబర్ 13: (నేటినిజం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్షా అభియాన్ కాంట్రాక్టు ఉద్యోగుల రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు



ఖమ్మం జిల్లా కేంద్రంలో సమగ్ర శిక్ష అభియాన్ కాంట్రాక్టు ఉద్యోగులు తమ ఉద్యోగ భద్రత కొరకు, హక్కుల కొరకు బుధవారం నుండి విధులు బహిష్కరించి ఖమ్మం జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నాచౌక్ లో మూడు రోజులుగా సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు రెగ్యులరైజేషన్ చేయడం కొరకు నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, గత ప్రభుత్వం ఇచ్చిన న్యాయమైన హామీలను వెంటనే నెరవేర్చి రెగ్యులర్ చేయాలని కోరారు. ప్రతి ఉద్యోగికి పది లక్షల జీవిత బీమా కల్పించాలని, ఐదు లక్షల ఆరోగ్య బీమా కల్పించాలన్నారు. మహిళలకు 108రోజులతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలన్నారు. 20లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్ కల్పించాలని, మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు 15లక్షల ఎక్స్ గ్రేషియాతో పాటు కుటుంబంలో ఒకరికి కాంట్రాక్టు ఉద్యోగం ఇవ్వాలని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ ఎన్నికల హామీ మేరకు సమగ్ర శిక్షా ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని మా సమస్యలను ప్రభుత్వం పరిష్కారం చేయకపోతే నిరాహార దీక్ష కు వెళ్లే ఆలోచనలో ఉన్నామని తెలిపారు.

# జిల్లాస్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించడానికి సమన్వయంతో వ్యవహరించాలి అదనపు కలెక్టర్ నగేష్

మెదక్, డిసెంబర్ 13: శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియం నందు జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయులకు అందరికీ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు జిల్లాలోని అన్ని పాఠశాలల నుండి వ్యాయామ ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ ఎం నగేష్ హాజరై జిల్లాస్థాయి సీఎం కప్ క్రీడా పోటీల నిర్వహణపై దిశానిర్దేశం చేశారు. ఈనెల 17వ తేదీన ప్రారంభించే జిల్లా స్థాయి వాలీబాల్ మరియు కబడ్డీ పోటీలను ఉద్దేశించి కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు అంతే కాకుండా క్రీడాకారులకు మధ్యాహ్నం భోజన వసతి ఏర్పాటు చేయాలని సూచించారు. క్రీడాకారులందరూ ఈనెల 17 తేదీన ఉదయం 8:00 గంటలకల్లా హాజరయ్యే విధంగా చూడాలని అన్ని మండలాల ఎంపీడీవోలను ఆదేశించారు. వ్యాయామ ఉపాధ్యాయులందరూ ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణానికి ఉదయం 7:00 గంటలకు హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడల అధికారి నాగరాజు, పిడి లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సెలవు కాలంలో పాలు, స్వీట్లు మరియు ఇతర ఆహార ఉత్పత్తులలో కల్తీని ఎదుర్కోవడానికి FSSAI ప్రత్యేక పండుగ డ్రైవ్‌లను ప్రారంభించింది

న్యూఢిల్లీ, డిసెంబర్ 13:ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా FSSAI ) దేశవ్యాప్తంగా వినియోగదారులకు సురక్షితమైన ఆహార ఉత్పత్తుల లభ్యతను నిర్ధారించడానికి పూర్తిగా కట్టుబడి ఉంది. దీని కోసం, ఈూాంఎ రాష్ట్రాలు మరియు దాని ప్రాంతీయ కార్యాలయాల ద్వారా ఆహార భద్రత మరియు ప్రమాణాలు క్రింద నిర్దేశించిన నాణ్యత మరియు భద్రతా పారామితులు మరియు ఇతర అవసరాలకు అనుగుణంగా తనిఖీ చేయడానికి వివిధ ఆహార ఉత్పత్తుల యొక్క సాధారణ నిఘా, పర్యవేక్షణ, తనిఖీ మరియు యాదృచ్ఛిక నమూనాలను నిర్వహిస్తుంది. చట్టం, 2006 మరియు దాని క్రింద రూపొందించబడిన నిబంధనలు. ఆహార నమూనాలు సరిపోని సందర్భాల్లో, ఆహార భద్రత మరియు ప్రమాణాల చట్టం, నియమాలు మరియు నిబంధనల ప్రకారం డిఫాల్ట్ చేసిన ఫుడ్ బిజినెస్ ఆపరేటర్లపై జరిమానా చర్యలు తీసుకోబడతాయి.

FSSAI పండుగ సీజన్ల ప్రారంభానికి ముందు మరియు చుట్టుపక్కల ప్రత్యేక పండుగ డ్రైవ్‌లను నిర్వహిస్తుంది. ఈ ప్రత్యేక డ్రైవ్‌ల కింద, కల్తీకి గురయ్యే ఆహార ఉత్పత్తుల యొక్క యాదృచ్ఛిక నమూనాలు, ముఖ్యంగా పాలు మరియు పాల ఉత్పత్తులైన నెయ్యి, ఖోయా, పనీర్ మరియు ముఖ్యంగా పండుగల సమయంలో స్వీట్లు వంటివి నిర్వహించబడతాయి. ఇంటెలిజెన్స్ ఇన్‌పుట్‌లు, గత నమూనా ఓ విశ్లేషణ చరిత్ర, స్థానిక మీడియాతో సహా వివిధ ఛానెల్‌లలో ఫిర్యాదులు ఓ నివేదికలతో సహా వివిధ వ్యాయామాల ద్వారా గుర్తించబడిన కల్తీకి సంబంధించిన అనుమానిత హాట్‌స్పాట్‌లలో డ్రైవ్‌లు నిర్వహించబడతాయి.

ఇంకా, ఆహార నాణ్యతను క్రమం తప్పకుండా తనిఖీ చేయడం మరియు పర్యవేక్షించడం కోసం, ఆహార పరీక్ష పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి FSSAరాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాలకు ఆర్థిక మరియు సాంకేతిక సహాయాన్ని అందించింది, ఇందులో హై ఎండ్ మరియు బేసిక్ ఎక్విప్‌మెంట్ సేకరణ, మైక్రోబయాలజీ లేబొరేటరీ ఏర్పాటు మరియు నిర్వహణ ఉన్నాయి. ఆకస్మిక పరిస్థితులు, మొబైల్ ఫుడ్ టెస్టింగ్ లాబొరేటరీస్, మ్యాన్‌పవర్, నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ టెస్టింగ్ అండ్ కాలిబ్రేషన్ లాబొరేటరీస్ అక్రిడిటేషన్ మొదలైనవి.

# కోర్టు కాంప్లెక్స్‌లలో మౌలిక సదుపాయాలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 13:న్యాయవ్యవస్థకు సంబంధించిన మౌలిక సదుపాయాల అభివృద్ధి ప్రాథమిక బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది. అయితే, రాష్ట్ర మరియు యుటి ప్రభుత్వాల వనరులను పెంపొందించడానికి, కేంద్ర ప్రభుత్వం 1993-94 నుండి జిల్లా మరియు సబార్డినేట్ జ్యుడీషియరీ కోసం మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రాయోజిత పథకం (అూా) ను అమలు చేస్తోంది. కేంద్రం మరియు రాష్ట్రాల మధ్య నిధుల భాగస్వామ్య పద్ధతిని నిర్దేశించారు. న్యాయవాదులు మరియు న్యాయవాదుల సౌకర్యార్థం కోర్టు హాలు, రెసిడెన్షియల్ యూనిట్లు, లాయర్ల హాళ్లు, టాయిలెట్ కాంప్లెక్స్‌లు మరియు డిజిటల్ కంప్యూటర్ రూమ్‌లు అనే ఐదు భాగాలు ఈ పథకం కింద ఉన్నాయి. రాష్ట్రాల వారీగా మహిళలకు ప్రత్యేక టాయిలెట్లు, ప్రత్యేక రికార్డు గదులు, లైబ్రరీ మరియు వైద్య సదుపాయాలు మొదలైన వాటిపై డేటా కేంద్రంగా సంగ్రహించబడలేదు.

ఇప్పటి వరకు రూ. 1993-94లో జ్యుడీషియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి కోసం కేంద్ర ప్రాయోజిత పథకం కింద 11,758 కోట్లు విడుదలయ్యాయి. ఈ పథకం కింద జిల్లా మరియు సబార్డినేట్ కోర్టులలో ఇప్పటి వరకు 21,977 కోర్టు హాళు మరియు 19,697 రెసిడెన్షియల్ యూనిట్లు నిర్మించబడ్డాయి. మరో 3,165 కోర్టు హాళ్లు, 2,618 రెసిడెన్షియల్ యూనిట్లు ప్రస్తుతం నిర్మాణంలో ఉన్నాయి. గత ఐదేళ్లలో రాష్ట్రం/యూటీలకు విడుదల చేసిన నిధుల వివరాలు అనుబంధించబడ్డాయి.

న్యాయ శాఖ, న్యాయ మరియు న్యాయ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం కూడా ఈకోర్టుల ప్రాజెక్ట్‌ను వికేంద్రీకృత పద్ధతిలో అమలు చేస్తోంది, భారత సుప్రీంకోర్టు ఈకమిటీతో సన్నిహిత సమన్వయంతో సంబంధిత హైకోర్టుల ద్వారా. గత 5 సంవత్సరాలలో, (ఆర్థిక సంవత్సరం 2019-20 నుండి 2024-25 వరకు) రూ. ఈకోర్టుల మిషన్ మోడ్ ప్రాజెక్ట్ కింద 2457.31 కోట్లు విడుదలయ్యాయి. న్యాయాన్ని అందరికీ అందుబాటులోకి తీసుకురావడానికి మరియు అందుబాటులో ఉండేలా చేయడానికి ప్రభుత్వం ఈకోర్టుల ప్రాజెక్ట్ కింద కింది చర్యలు/ఇ-ఇన్షియేటివ్‌లను తీసుకుంది

# ప్రత్యామ్నాయ వివాద పరిష్కార యంత్రాంగాల రంగంలో ప్రభుత్వ కార్యక్రమాలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 13:గత దశాబ్దంలో, భారత ప్రభుత్వం ప్రత్యామ్నాయ వివాద పరిష్కారం ) మెకానిజమ్‌ల రంగంలో అనేక కార్యక్రమాలు చేపట్టింది. ప్రభుత్వం మధ్యవర్తిత్వం మరియు మధ్యవర్తిత్వంతో సహా ఆఖీ మెకానిజమ్‌లను ప్రోత్సహిస్తోంది, ఎందుకంటే ఈ యంత్రాంగాలు తక్కువ వ్యతిరేకతను కలిగి ఉంటాయి మరియు వివాదాలను పరిష్కరించే సంప్రదాయ పద్ధతులకు మెరుగైన ప్రత్యామ్నాయాన్ని అందించగలవు. ఈ యంత్రాంగాలను బలోపేతం చేయడానికి మరియు వాటిని మరింత ప్రభావవంతంగా మరియు త్వరితగతిన చేయడానికి వివిధ కార్యక్రమాలు చేపట్టబడ్డాయి. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం సంవత్సరాలుగా తీసుకున్న ప్రధాన కార్యక్రమాలు;

మధ్యవర్తిత్వ మరియు రాజీ చట్టం, 1996 2015, 2019 మరియు 2020 సంవత్సరాల్లో క్రమక్రమంగా సవరించబడింది. ఈ సవరణలు మధ్యవర్తిత్వ చర్యలను సకాలంలో ముగించడం, మధ్యవర్తుల తటస్థత, న్యాయపరమైన జోక్యాన్ని తగ్గించడం మరియు న్యాయపరమైన జోక్యాన్ని తగ్గించడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. అవార్డులు. సవరణలు సంస్థాగత మధ్యవర్తిత్వాన్ని ప్రోత్సహించడం, ఉత్తమ ప్రపంచ పద్ధతులను ప్రతిబింబించేలా చట్టాన్ని నవీకరించడం మరియు సందిగ్ధతలను పరిష్కరించడం ద్వారా మధ్యవర్తిత్వ సంస్థలు అభివృద్ధి చెందగల మధ్యవర్తిత్వ పర్యావరణ వ్యవస్థను ఏర్పాటు చేయడం లక్ష్యంగా ఉన్నాయి.

ఇండియా ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ సెంటర్ యాక్ట్, 2019, సంస్థాగత మధ్యవర్తిత్వాన్ని సులభతరం చేయడానికి మరియు కేంద్రాన్ని ఒక స్వతంత్ర సంస్థగా ప్రకటించడానికి స్వతంత్ర, స్వయంప్రతిపత్త మరియు ప్రపంచ స్థాయి సంస్థను సృష్టించే ఉద్దేశ్యంతో ఇండియా ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ సెంటర్ (సెంటర్) స్థాపన కోసం రూపొందించబడింది. జాతీయ ప్రాముఖ్యత కలిగిన సంస్థ. అప్పటి నుండి కేంద్రం స్థాపించబడింది మరియు మధ్యవర్తిత్వం ద్వారా వాణిజ్య వివాదాల పరిష్కారానికి తటస్థ వివాద పరిష్కార వేదికను అందించడం ద్వారా దేశీయ మరియు అంతర్జాతీయ పార్టీల మధ్య విశ్వాసాన్ని ప్రేరేపించడం లక్ష్యంగా పెట్టుకుంది. సమర్థవంతమైన మరియు సమయానుకూల మధ్యవర్తిత్వ ప్రక్రియపై దృష్టి సారించి దేశీయ మరియు అంతర్జాతీయ మధ్యవర్తిత్వ నిర్వహణను సులభతరం చేయడానికి కేంద్రం ఇండియా ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ సెంటర్ (కండక్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్) రెగ్యులేషన్స్, 2023కి నోటిఫై చేసింది. ఇండియా ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ సెంటర్ యాక్ట్, 2019లోని సెక్షన్ 28 కింద స్థాపించబడిన ఛాంబర్ ఆఫ్ ఆర్బిట్రేషన్ దేశీయ మరియు అంతర్జాతీయ మధ్యవర్తుల కోసం ప్రఖ్యాత ఆర్బిట్రేటర్‌లను ఎంప్యానెల్ చేయడం కొనసాగిస్తుంది. కేంద్రం దేశంలోనే ఒక మోడల్ ఆర్బిట్రల్ సంస్థగా మారాలని, తద్వారా మధ్యవర్తిత్వానికి సంబంధించిన సంస్థాగత ఫ్రేమ్‌వర్క్ నాణ్యతను పెంపొందించడానికి మార్గం సుగమం చేయాలని భావిస్తోంది. ప్రస్తుతం కేంద్రం ఆధ్వర్యంలో 13 మధ్యవర్తిత్వ వ్యవహారాలు కొనసాగుతున్నాయి.

ప్రీ-ఇన్‌స్టిట్యూషన్ మధ్యవర్తిత్వం మరియు సెటిల్‌మెంట్ (ఖఎటూ) మెకానిజం కోసం ఇంటర్-ఎలియాను అందించడానికి కమర్షియల్ కోర్టుల చట్టం, 2015 2018 సంవత్సరంలో సవరించబడింది. ఈ మెకానిజం ప్రకారం, నిర్దిష్ట విలువ కలిగిన వాణిజ్య వివాదం ఏదైనా అత్యవసర మధ్యంతర ఉపశమనం గురించి ఆలోచించనట్లయితే, కోర్టును ఆశ్రయించే ముందు పార్టీలు ముందుగా ఖఎటూ యొక్క తప్పనిసరి పరిష్కారాన్ని పూర్తి చేయాలి. మధ్యవర్తిత్వం ద్వారా వాణిజ్య వివాదాలను పరిష్కరించుకోవడానికి పార్టీలకు అవకాశం కల్పించడం దీని లక్ష్యం.

# గ్రూప్ -02 పరీక్షా కేంద్రాలను పరిశీలించిన రెవెన్యూ డివిజనల్ అధికారి రమాదేవి

మెదక్, డిసెంబర్ 13:మెదక్ పట్టణంలో గ్రూప్ 2 పరీక్షలు నిర్వహించే పరీక్షా కేంద్రాలను ఆర్డీఓ రమాదేవి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరీక్ష సమయం దగ్గర పడుతున్నందున మెదక్ లో 11 పరీక్షా కేంద్రాలు సిద్ధం చేయడంలో భాగంగా పరిశీలించడం జరిగిందన్నారు. గ్రూప్ -02 పరీక్షా కేంద్రాలైన 1 గీతా హైస్కూల్ మోంబోజిపల్లి 2 ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలికలు ఎమ్డికె 3 గీతా జెఆర్ కళాశాల ఎండికె 4 సిద్ధార్థ్ జూనియర్న్ని తనిఖీ చేశామన్నారు. ఆర్డిఓ వెంట తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రామాయి గ్రామీణ బ్యాంక్ దోపిడీకి విఫల యత్నం..

## -అలారం సైరన్ మోగడంతో దుండగుల పరార్..



ఆదిలాబాద్, డిసెంబర్ 13:ఆదిలాబాద్ జిల్లా రూరల్ మండలం రామాయి గ్రామీణ బ్యాంక్ దోపిడీకి దుండగులు విఫలయత్నం చేసిన ఘటన అర్ధరాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. ఆదిలాబాద్ రూరల్ మండలం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ లో అర్ధరాత్రి దోపిడీ చేసేందుకు ఒక ముఠా రాత్రి 1:30 సమయంలో గోడకు కన్నం వేసి, బ్యాంకులో చొరబడేందుకు ప్రయత్నించింది.

లాకర్ లో దాచి ఉన్న రూ.20లక్షల నగదును చోరీ చేసేందుకు ప్రయత్నించగా.. వెంటనే అక్కడ బిగించి ఉన్న అలారం సైరన్ మోగడంతో గ్రామస్తులు బ్యాంకు వద్దకు పరుగున వచ్చారు. ఇది గమనించిన నిందితులు అక్కడే చెప్పులు వదిలి పరుగులు తీసి పారిపోయారు. సీసీ కెమెరాలు, ఆధునిక సాంకేతిక అలారం ఏర్పాటు చేయడం వల్ల బ్యాంకులో చోరీ జరగలేదని డి.ఎస్.పి జీవన్ రెడ్డి వివరించారు. రూరల్ సీఐ ఫణిందర్, ఎస్సైలు, జాగిలాల సహాయంతో క్లూస్ టీం బృందాలతో నిందితుల కోసం గాలిస్తున్నారు.

# బేగంబజార్‌లో దారుణ ఘటన..

## -భార్య, కొడుకును కిరాతకంగా చంపి తర్వాత అతను ఆత్మహత్య

హైదరాబాద్ డిసెంబర్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ):: నగరంలోని బేగంబజార్‌లో దారుణ సంఘటన చోటుచేసుకుంది. ఓ వ్యక్తి తన భార్య, కొడుకును కిరాతకంగా చంపి తర్వాత అతను ఆత్మహత్య చేసుకున్న ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. స్థానికుల సమాచారం ప్రకారం.. శుక్రవారం తెల్లవారుజామున 4.30 గంటలకు సిరాజ్ అనే వ్యక్తి.. తన భార్య గొంతు కోసి.. కొడుకు గొంతు నులిమి హత్య చేశాడు.తల్లిని, సోదరుడిని తన తండ్రి చంపుతుండగా చూసిన మరో కుమారుడు భయంతో కేకలు వేస్తూ ఇంట్లో నుంచి బయటకు పరుగులు పెట్టాడు. అనంతరం సిరాజ్ ఫ్యాన్ కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు, క్లూస్ టీమ్ వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతులను ఉత్తర్ ప్రదేశ్ కు చెందిన కుటుంబంగా పోలీసులు గుర్తించారు. మృతదేహాలను పోస్ట్ మార్టం కోసం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అరుణాచలేశ్వరుని సన్నిధిలో కాంగ్రెస్ ముఖ్య నేతలు



ఖమ్మం, డిసెంబర్ 13: (నేటినిజం ప్రతినిధి) ప్రతి సంవత్సరం ఇదే భరణి-కృతికా నక్షత్రం రోజున అరుణాచలంలో మహా దీపోత్సవం (మహాజ్యోతి సందర్శన) కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, రాష్ట్ర నీటిపారుదల సంస్థ చైర్మన్ మువ్వా విజయబాబు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్ళూరు బ్రహ్మయ్య, చంద్రశేఖర్ లు అరుణగిరి ప్రదక్షిణం చేసి, మహాజ్యోతిని సందర్శించి అరుణాచలేశ్వరుని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వేలాదిమంది భక్తులకు మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఈ మహా దీపోత్సవ ము రోజున అన్నదానం నిర్వహించడం, మహాజ్యోతి దర్శనం, స్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని, అదృష్టంగా భావిస్తున్నామని హర్షం వ్యక్తం చేశారు. ఈ రోజు తెలంగాణ నుండి, ఇతర రాష్ట్రాల నుండి ఈ దివ్య జోతి సందర్శనం కొరకు లక్షలాది భక్తులు తరలిరావడం గొప్ప విశేషం. ఈ రోజు న పవిత్రమైన అరుణాచలంలో గిరి పై మహా జోతి ప్రారంభమైనాక, అరుణాచలంలో దీపాలు వెలిగిస్తారు. పవిత్రమైన ఈ రోజున గిరి ప్రదక్షిణ చేస్తే 1000సార్లు ప్రదక్షిణ చేసినట్లుగా ఫలితం ఉంటుందని భక్తుల విశ్వాసం. ఈ కార్యక్రమంలో కటకం శ్రీనివాస రావు, చంద్రశేఖర్, మహేష్ స్వామి, వేణు, బ్రహ్మారెడ్డి, పాల్గొన్నారు.

# విద్యార్థి దొరికాడు..

వరంగల్, డిసెంబర్ 13:వరంగల్ జిల్లాకు చెందిన విద్యార్థి కుడ్ల యశ్వంత్ దొరికాడు. వరంగల్ నగరం 34వ డివిజన్ శివనగర్ ఏకశిల డీజీ స్కూల్ లో ఆరవ తరగతి చదువుతున్న విద్యార్థి గురువారం మధ్యాహ్నం ఇంటికి వెళుతున్నానని పాఠశాలలో చెప్పి బయటకు వచ్చి అదృశ్యమయ్యాడు. కుటుంబ సభ్యులు వెంటనే మిల్స్ కాలనీ పోలీసులకు సమాచారం అందించారు. సర్కిల్ ఇన్ స్పెక్టర్ జె వెంకటరత్నం సకాలంలో స్పందించి విద్యార్థి ఆచూకీ గురించి ప్రయత్నం చేశారు. పోలీసులు వెంటనే దర్యాప్తు చేపట్టారు. రైల్వే స్టేషన్ లోని సీసీ కెమెరాలను పరిశీలించారు.మధ్యాహ్నం మచిలీపట్నం వెళ్లే ట్రైన్ ను గుర్తించి రైల్వే ఆర్పీఎఫ్ సమాచారం అందించగా వరంగల్ ఆర్పీఎఫ్ అధికారులు అన్ని రైల్వే స్టేషన్లకు సమాచారం అందించారు. గురువారం అర్ధరాత్రి నెల్లూరు ఆర్పీఎఫ్ పోలీసులు తప్పిపోయిన విద్యార్థిని గుర్తించారు. విద్యార్థిని తమ సంరక్షణలో ఉంచుకొని వెంటనే వారు తల్లిదండ్రులకు, వరంగల్ ఆర్పీఎఫ్ సిబ్బందికి, మిల్స్ కాలనీ పోలీసులకు సమాచారం అందించారు. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, నెల్లూరు ఆర్పీఎఫ్ పోలీస్ స్టేషన్ కు చేరుకున్నారు. విద్యార్థి యశ్వంత్ దొరికాడనే సమాచారంతో నగరవాసులు ఊపిరిపీల్చుకొని ఆనందం వ్యక్తం చేశారు. తక్షణమే స్పందించిన మిల్స్ కాలనీ పోలీసులకు నగరవాసులు అభినందలు తెలిపారు.

# జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవం

న్యూఢిల్లీ, డిసెంబర్ 13:శక్తి సామర్థ్యం సుస్థిర అభివృద్ధికి మూలస్తంభంగా నిలుస్తుంది, పురోగతి మరియు పర్యావరణ సారథ్యం యొక్క దారాలను నేయడం. భారతదేశంలో, స్థిరత్వం కోసం ఈ లోతైన అంకితభావాన్ని డిసెంబర్ 14న జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవంగా ఉద్వేగభరితంగా జరుపుకుంటారు. ఈ వార్షిక ఆచారం ఆశాకిరణంగా మరియు భాగస్వామ్య బాధ్యతగా ప్రకాశిస్తుంది, స్థిరమైన శక్తి పద్ధతులను అవలంబించవలసిన కీలక అవసరాన్ని నొక్కి చెబుతుంది. ఒక ఉత్సవ సందర్భానికి మించి, ఇది వ్యక్తులు, పరిశ్రమలు మరియు సంస్థలకు ఇంధన సామర్థ్యాన్ని స్వీకరించడానికి చోదక శక్తిగా పనిచేస్తుంది, పచ్చదనంతో కూడిన, మరింత సామరస్య పూర్వకమైన భవిష్యత్తుకు మార్గం సుగమం చేస్తుంది.

జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవం మన జీవితాల్లో శక్తి పోషిస్తున్న కీలక పాత్రను మరియు దానిని కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను గుర్తు చేస్తుంది. 1991లో ప్రవేశపెట్టబడిన ఈ రోజు విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ (ఃఇఇ)చే నిర్వహించబడుతుంది, ఇది ఇంధన సామర్థ్యం మరియు పరిరక్షణ పట్ల దేశం యొక్క నిబద్ధతకు ప్రతీక. శక్తి పరిరక్షణ, దాని ప్రధాన భాగం, సమర్థవంతమైన పద్ధతులు మరియు సాంకేతికతలను ప్రోత్సహించడం ద్వారా అనవసరమైన శక్తి వినియోగాన్ని తగ్గించడం. ఇది మన దినచర్యలలో శక్తి-చేతన ప్రవర్తనను ఏకీకృతం చేయాల్సిన సమిష్టి బాధ్యత. అలా చేయడం ద్వారా, మేము భవిష్యత్ తరాలకు వనరులను ఆదా చేయడమే కాకుండా పర్యావరణ క్షీణతను తగ్గించడంలో కూడా దోహదపడతాము.

నేషనల్ ఎనర్జీ కన్జర్వేషన్ డే వేడుకల షోస్టాపర్ అనేది ప్రతిష్టాత్మకమైన నేషనల్ ఎనర్జీ కన్జర్వేషన్ అవార్డ్స్ (ఔఇఅం), ఇది విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ (ఃఇఇ) చొరవ. 1991లో స్థాపించబడింది, జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవ ప్రకటనతో పాటు, ఈ అవార్డులు పారిశ్రామిక యూనిట్లు, సంస్థలు మరియు స్థాపనల యొక్క అసాధారణమైన ప్రయత్నాలను గౌరవిస్తాయి, ఇవి తమ కార్యాచరణ సామర్థ్యాన్ని కొనసాగించడం లేదా పెంచడం ద్వారా ఇంధన వినియోగాన్ని గణనీయంగా తగ్గించాయి.14, ఈ అవార్డులను గౌరవనీయులైన ప్రముఖులు అందజేస్తారు. సంవత్సరాలుగా, ఔఇఅం ఒక ప్రముఖ వేదికగా పరిణామం చెందింది, ఇంధన సంరక్షణలో రాణించడానికి వివిధ రంగాల్లోని వాటాదారుల మధ్య పోటీ మరియు ఆవిష్కరణల స్ఫూర్తిని పెంపొందించింది.

2024 నేషనల్ ఎనర్జీ కన్జర్వేషన్ అవార్డ్స్ డిసెంబర్ 14, 2024న ఎనర్జీ కన్జర్వేషన్ డే వేడుకల సందర్భంగా అందించబడతాయి.

# నగరంలో ఇష్టారీతిన భవన నిర్మాణాలు




వరంగల్, డిసెంబర్ 13:హన్మకొండ పట్టణంలో భవన నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. అధికారులు హెచ్చరిస్తున్నా కనీస నిబంధనలు పాటించకుండా "అంతా మా ఇష్టం" అన్నట్లుగా ముకుందా జ్యూవెల్లరీ షాపు యజమానులు వ్యవహరిస్తున్నారు. సెట్‌బ్యాక్ వదలకుండానే నిర్మాణాలు కొనసాగిస్తున్నారు.

కొత్త మాస్టర్‌ప్లాన్ అమల్లోకి వచ్చినా పాత మాస్టర్ ప్లాన్ ప్రకారమే నిర్మాణాలు జరుగుతున్నాయి. హన్మకొండ నగరం నడిబొడ్డున అక్రమంగా యథేచ్ఛగా నిబంధనలకు విరుద్ధంగా బిల్డింగ్ నిర్మించడమే కాదూ? అందులో రేపు ముకుందా జ్యూలరీ షాపు ఓపెనింగ్ కి భారీ ఏర్పాట్లు సైతం చేస్తున్నారు.

ఆ భవనం నిబంధనలకు విరుద్ధంగా ఉంది.. అని బల్దియా అధికారులు గత రెండు రోజుల క్రితం నోటీసులు సైతం ఇచ్చారు. కానీ అవేవి మాకు పట్టవు..మీ నోటీసులకు భయపడేదే లేదు అన్నట్లుగా రేపు షాపు ఓపెనింగ్ ఏర్పాట్లు చేసినా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంపై పలు అనుమానాలకు తావిస్తోంది.

కార్పొరేట్ స్థాయిలో ఏర్పాటు చేస్తున్న షాపుకి కనీసం వాహనాలు నిలిపేందుకు స్థలం కూడా ఉండడం లేదు. నాలుగు కార్లు నిలిపితే..మరో కారు రోడ్డుపైనే పెట్టాల్సిన దుస్థితి ఉంది. ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో అనేక ఇబ్బందులు ఎదురవుతాయి. మాస్టర్ ప్లాన్‌కు అనుగుణంగా వంద గజాలు దాటితే పది ఫీట్ల వరకు సెట్‌బ్యాక్‌ను వదిలివేయాలి.

ఆహ్వానము




ఎదిరెపల్లి మశమ్మ స్మారక పురస్కారం - 2024
ప్రముఖ కవి, విమర్శకులు
గుంటూరు లక్ష్మీనరసయ్య గారికి
ప్రదానం
15-12-2024, ఆదివారం, సమయం : ఉ॥ 11-00 గం॥కు
వేదిక : సింగిల్‌విండో కార్యాలయం, ఆర్.డి.ఓ.ఆఫీస్ ఎదురుగా, నాగర్‌కర్నూల్.
అధ్యక్షులు : వనపట్ల సుబ్బయ్య అధ్యక్షులు, నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక
పురస్కార గ్రహీత : గుంటూరు లక్ష్మీనరసయ్య ప్రముఖ కవి, విమర్శకులు
ముఖ్య అతిథి : డా. యాకూబ్ హైదరాబాద్ బుక్‌ఫెయిర్ అధ్యక్షులు
ప్రధాన వక్త : డా.కోయి కోటేశ్వర్ రావు తెలుగుశాఖ అధ్యక్షులు, ప్రభుత్వ సిటీ కళాశాల
విశిష్ట అతిథులు : జెట్టి ధర్మరాజు ఎస్.సి.ఎస్.టి.,బి.సి.మైనార్టీ రాష్ట్ర అధ్యక్షులు
కోట్ల వెంకటేశ్వర రెడ్డి కాళోజీ అవార్డు గ్రహీత
డా. ప్రతాప్ కౌటిళ్యా సైన్స్ పాపులర్ రచయిత
మంగి విజయ్ దళిత నాయకులు
కొత్తపల్లి కుమార్ బహుజన నాయకులు
చిక్కొండ్ర నాగన్న బహుజన నాయకులు
నాగవరం బాల్‌రాం ప్రముఖ కవి
కందికొండ మోహన్ సీనియర్ జర్నలిస్టు
వహీద్‌ఖాన్ కవి, కథకులు
కందికొండ గీత ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షులు
సంబరాజు రవిప్రకాశ రావు కవి, రచయిత
ముచ్చర్ల దినకర్ జర్నలిస్ట్
కల్వకోల్ మద్దిలేటి కవి, గాయకులు
దేవరపాగ ప్రభాకర్ యం.ఇ.ఎఫ్. జిల్లా అధ్యక్షులు
వసంతం దేవరాజు యాదవసంఘం అధ్యక్షులు
ఎదిరెపల్లి కాశన్న ఎదిరెపల్లి మశమ్మ స్మారక పురస్కార కమిటి

# వెనుకబడిన జిల్లాలకు రూ.1,800 కోట్లు విడుదల చేయండి...

-ఉమ్మడి సంస్థల నిర్వహణ వ్యయం రూ.408 కోట్లు ఏపీ నుంచి ఇప్పించండి..
-ఎక్సటర్నల్లీ ఎయిడెడ్ ప్రాజెక్టుల నిధుల వసూలు ఉత్తర్వులు ఉపసంహరించుకోండి.
-కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి



న్యూ ఢిల్లీ డిసెంబర్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: రాష్ట్ర పునర్విభజన చట్టంలో పేర్కొన్న విధంగా తెలంగాణలోని వెనుకబడిన జిల్లాలకు పెండింగ్‌లో ఉన్న రూ.1,800 కోట్ల గ్రాంటును వెంటనే విడుదల చేయాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రితో పార్లమెంట్‌లోని ఆమె ఛాంబర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన వెనుకబడిన జిల్లాలకు కేంద్రం నుంచి రావల్సిన గ్రాంటుపై చర్చించారు. పునర్విభజన చట్టంలో తెలంగాణలోని తొమ్మిది జిల్లాలకు ఏటా రూ.450 కోట్ల చొప్పున గ్రాంటు విడుదలకు అంగీకరించారని ఆయన గుర్తు చేశారు. 2019-20, 2021-22, 2022- 23, 2023-24 సంవత్సరాలకు సంబంధించిన గ్రాంటును ఇప్పటి వరకు విడుదల చేయలేదని, నాలుగేళ్లకు కలిపి పెండింగ్‌లో ఉన్న రూ.1,800 కోట్ల గ్రాంటును వెంటనే విడుదల చేయాలని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.. రాష్ట్ర పునర్విభజన తర్వాత హైదరాబాదలోని హైకోర్టు, రాజ్ భవన్, లోకాయుక్త, రాష్ట్ర మానవ హక్కుల కమిషన్, జ్యుడిషియల్ అకాడమీ సహా ఇతర ఉమ్మడి సంస్థల నిర్వహణను తెలంగాణ ప్రభుత్వమే భరించిందని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి తెలియజేశారు. ఆయా సంస్థల విభజన పూర్తయ్యే వరకు నిర్వహణకు అయిన రూ.703.43 కోట్లను తెలంగాణ ప్రభుత్వమే భరించిందని.. అందులో ఆంధ్రప్రదేశ్ వాటా రూ.408.49 కోట్లను తెలంగాణకు చెల్లించాల్సి ఉందని సీఎం కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆ మొత్తం చెల్లింపునకు ఆంధ్రప్రదేశ్ సమ్మతి తెలిపిందని, కేంద్ర హోం శాఖ సైతం ఆ మొత్తం తెలంగాణకు చెల్లించాలని ఏపీకి లేఖలు రాసిందని సీఎం వివరించారు. అయినప్పటికీ ఇప్పటి వరకు ఆంధ్రప్రదేశ్ ఆ మొత్తాన్ని తెలంగాణకు చెల్లించలేదని...ఆ రూ.408.49 కోట్లను వడ్డీతో సహా తెలంగాణకు చెల్లించేలా కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వాలని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. విదేశీ ఆర్థిక సహాయంతో చేపట్టిన ప్రాజెక్టులకు సంబంధించి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య రుణాల పంపిణీ విషయంలో తెలంగాణ నుంచి ఏకపక్షంగా రూ.2,547.07 కోట్ల రికవరీకి కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా ఆదేశాలు ఇచ్చిందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేశారు. ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వం తీవ్ర నిరసన తెలిపినా పట్టించుకోలేదని, ఈ విషయంపై మరోసారి సమీక్షించి సరైన నిర్ణయం తీసుకోవాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు.

# రబీ సాగుకు నీరు విడుదల చేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

కామారెడ్డి డిసెంబర్ 13: రైతులు సాగు నీటిని పొదుపుగా వాడుకోవాలని పిలుపునిచ్చారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.. కామారెడ్డి జిల్లాలోని నిజాం సాగర్ ప్రాజెక్టు నుంచి ఆయకట్టు రైతులకు నేడు నీటిని విడుదల చేశారు. ముందుగా గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదిలారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ వెంట మాజీ మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్యేలు తోట లక్ష్మీకాంత్ రావు, జిల్లా కలెక్టర్, ఇరిగేషన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అనంతరం మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. నిజాంసాగర్ ప్రాజెక్టుకు రావడం ఆనందంగా ఉందని వివరించారు.

వందేళ్ల చరిత్ర గల ప్రాజెక్టు నిజాం సాగర్ అని.. ఇది నిర్మాణ నైపుణ్యానికి నిలువెత్తు సాక్ష్యమన్నారు. ఆన్ ఆఫ్ మోడ్‌లో సాగునీటిని అందిస్తామని తెలిపారు. నాగమడుగు ఎత్తిపోతల పథకాన్ని త్వరలోనే పూర్తి చేస్తామని మంత్రి రైతులకు హామీ ఇచ్చారు. లెండి ప్రాజెక్ట్ పూర్తి అయ్యేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

# రైతు సమస్యలపై దేవినేని ధర్నా.. రోడ్డుపై బైఠాయింపు



అమరావతి, డిసెంబర్ 13:విజయవాడలో ఇవాళ ఉదయం స్వల్ప ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకున్నాయి. నగరంలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో విజన్ 2047 కార్యక్రమం జరుగుతుండగా మరోవైపు వైసీపీ కేంద్ర నాయకత్వం పిలుపు ఇచ్చిన రైతుకు అండగా కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చేందుకు వైసీపీ నాయకులు, కార్యకర్తలు ప్రయత్నించారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై కలెక్టర్ కి వినతిపత్రం ఇచ్చేందుకు వెళ్తున్న ఎన్టీఆర్ జిల్లా వైసీపీ అధ్యక్షుడు దేవినేని అవినాష్ ని పోలీసులు ముందుకు వెళ్లకుండా నిలువరించారు.

వైసీపీ కార్యక్రమానికి అనుమతులు లేవంటూ పోలీసులు అడ్డుకోవడంతో నడిరోడ్డు మీద దేవినేని అవినాష్ నిరసనకు దిగారు. ఈ పరిస్థితుల్లో పోలీసులకు వైసీపీ నేతలకు మధ్య వాగ్వివాదంతో పాటు స్వల్ప ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు నేతలను అదుపులోకి తీసుకుని పోలీస్ జీపు ఎక్కించి తీసుకువెళ్లారు. పోలీసుల తీరును తప్పుబట్టిన అవినాష్ ప్రజాస్వామ్యంలో ఇటువంటి చర్యలు తగవని ఆగ్రహం వ్యక్తం చేశారు.రైతులకు అండగా నిలవడం తప్పా అంటూ పోలీసులను అవినాష్ ప్రశ్నించారు. అవినాష్ తో పాటు మరికొంతమంది వైసీపీ నేతలను అరెస్ట్ చేసిన పోలీసులు జీపుల్లో వేరే ప్రాంతానికి తరలించారు. ఎక్కడికి తీసుకువెళ్తున్నారో కూడా పోలీసులు సమాధానం చెప్పాలంటూ వైసీపీ నాయకులు, కార్యకర్తలు డిమాండ్ చేశారు.

# కేసీ కెనాల్‌లో మొసలి హల్చల్..



అమరావతి, డిసెంబర్ 13:మండలంలోని భానుక చర్ల ఎర్త్ రెగ్యులేటర్ సమీపంలోని కేసీ కెనాల్‌లో మొసలి మొసలి హల్చల్ చేసింది. దీంతో మండల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.గత కొన్ని రోజుల క్రితం తంగడంచ గ్రామం సమీపంలోని నేషనల్ హైవేపై మొసలి కనిపించింది దీంతో రోడ్డుపై మొసలిని చూసిన ప్రయాణికులు, స్థానికులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. అక్కడి నుంచి మొసలి కనిపించలేదు. రెండు రోజుల తర్వాత కెసి కాలువలో మొసలి సంచరిస్తూ కనిపించింది. దీంతో ఒక్కసారిగా రైతులు భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సుజాత అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు రిస్క్ టీం బీట్ ఆఫీసర్ పీరా కేసికినాల వద్దకు చేరుకొని గాలింపు చేపట్టారు. మొసలి కనిపించకపోవడంతో ప్రజలు, రైతులు కెసి కెనాల్‌లోకి వెళ్లవద్దని అధికారులు కోరారు. కెసి కెనాల్ మెట్లపై మహిళలు బట్టలు ఉతకడానికి వెళ్ళరాదని అన్నారు.

కెసి కెనాల్‌లో నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడంతో మొసలిని గుర్తించలేకపోతున్నామన్నారు. కెసి కెనాల్ నీటి ప్రవాహాన్ని తగ్గించి వీలైనంత త్వరగా మొసలిని పట్టుకునేందుకు కృషి చేస్తామని అటవీ అధికారులు తెలిపారు.

# ఏడాది పాలనలో గురుకులాలు, హాస్టళ్లు ఆగమాగం : హరీశ్ రావు



సిద్దిపేట, డిసెంబర్ 13: సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రశాంత్ నగర్ ఇంటిగ్రేటెడ్ ప్రభుత్వ హాస్టల్‌లో గురువారం సాయంత్రం మాజీ మంత్రి హరీశ్ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేసిన హరీశ్ రావు? వసతి గృహంలో నెలకొన్న సమస్యల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ..

రేవంత్ రెడ్డి ఏడాది పాలనతో గురుకులాలు, హాస్టళ్లు అన్నీ ఆగమైపోయిన పరిస్థితి నెలకొందని అన్నారు. రేవంత్‌రెడ్డి హయాంలో వేలాది మంది విద్యార్థులు ఆసుపత్రుల పాలయ్యారని? 49 మంది విద్యార్థులను ప్రభుత్వం పొట్టన పెట్టుకుందని ఆరోపించారు.

"3 లక్షల కోట్ల బడ్జెట్ ఉన్నటువంటి రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ,బీసీ పిల్లలకు కడుపునిండా అన్నం పెట్టే పరిస్థితుల్లో ప్రభుత్వం లేదు. కెసిఆర్ 1000కి పైగా గురుకులాలు స్థాపించి గురుకులాల గౌరవాన్ని ఎవరెస్టు శిఖరం అంత ఎత్తులో పెట్టారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఎస్సీ, ఎస్టీ హాస్టళ్ళకు గ్రీన్ ఛానల్ ద్వారా నిధులు విడుదల చేస్తున్నామని చెప్పారు. ఈ ఇంటిగ్రేటెడ్ హాస్టల్ కు జూన్ నుండి నవంబర్ వరకు ఆరు నెలలుగా మెస్ చార్జీల చెల్లింపులు జరగలేదు. దాదాపు తొమ్మిది లక్షల 50 వేల రూపాయలు బిల్లులు పెండింగులో ఉన్నాయి.

హాస్టల్ వార్డెన్లు బంగారం కుదవబెట్టి అప్పులు తెచ్చి విద్యార్థుల ఆకలి తీరుస్తున్నారు. మెస్ చార్జీలు సకాలంలో చెల్లించకపోతే విద్యార్థులకు నాణ్యమైన భోజనం ఎలా పెడతారు.. విద్యార్థులు ఆసుపత్రి పాలైతే ఉపాధ్యాయులను, వార్డెన్లను సస్పెండ్ చేస్తా అంటున్నావ్. శిక్ష రేవంత్ రెడ్డికి వెయ్యాలి. మెస్సు బిల్లులు చెల్లించండి. మెసేజ్ చార్జీలు పెండింగ్ లో పెట్టింది రేవంత్ రెడ్డి, కాబట్టి శిక్ష ముఖ్యమంత్రికి వేయాలి.

రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటుతాయి చేతలు గడప కూడా దాటవు. రాష్ట్రమంతా ఇదే పరిస్థితి ఉందేమో. గత సంవత్సరం విద్యార్థులకు ప్లేటు, గ్లాసు, స్పూన్, టవల్స్, స్కూల్ యూనిఫార్మ్ అన్ని సకాలంలో అందాయి. ఈ సంవత్సరం ఇవేవీ ఇవ్వలేదు అని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రేవంత్ రెడ్డి రాజీవ్ గాంధీ పుట్టిన రోజుకు ఫుల్ పేజీ పేపర్ యాడ్ ఇస్తున్నారు. తొమ్మిది రోజుల విజయోత్సవాలు జరుపుకున్నారు. కానీ ఈ పిల్లలకు బుక్కెడు అన్నం పెట్టే చాతకాదా.. విద్యార్థులను అర్ధాకలితో ఉంచినందుకు ఏడాది విజయోత్సవాలు చేసుకుంటున్నావా?

ఆడపిల్లల హాస్టల్లలో చలికాలం వేడి నీళ్లు రాక ఇబ్బంది పడుతున్నారు. ఎస్సీ గురుకుల పాఠశాలల్లో అక్టోబర్, నవంబర్ మెస్ బిల్లులు పెండింగ్ ఉన్నాయి. పార్ట్ టైం ఉద్యోగులకు 8 నెలలుగా జీతాలు ప్రభుత్వం ఇవ్వడం లేదు. 8 నెలల నుండి జీతాలు చెల్లించకపోతే వారు ఎలా పని చేస్తారు? వాళ్ళ కుటుంబాన్ని ఎలా పోషిస్తారు.

ఎస్సీ గురుకుల పాఠశాలల్లో ఆరు నెలలుగా కాస్మెటిక్ చార్జీలు పెండింగ్ లో ఉన్నాయి. ఇదీ రేవంత్ రెడ్డి ఏడాది పాలన! కోతలు ఎక్కువ చేతలు తక్కువ. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి గారు సత్యవతి రాథోడ్ గారు.. వికారాబాద్ జిల్లా తాండూరులో ఫుడ్ పాయిజన్ వల్ల బాలికలు ఆసుపత్రిలో పాలైతే వారిని పరామర్శించేందుకు వెళ్తుండగా ప్రభుత్వం అడ్డుకోవడం దుర్మార్గం.

ప్రభుత్వం సక్రమంగా హాస్టళ్ళు నడుపుతున్న మాట నిజమైతే మాజీ మంత్రులు పోతుంటే ఎందుకు అడ్డుకున్నావు రేవంత్ రెడ్డి? మీ తప్పులు, మీ లోపాలు బయటపడతాయని సబితని అడ్డుకున్నారు. అరెస్టులు కాదు చేయాల్సింది, పిల్లలకు కడుపునిండా అన్నం పెట్టు. సంవత్సర కాలం నుంచి హాస్టల్ భవనాలకు అద్దెలు చెల్లించడం లేదు. వెంటనే హాస్టల్ రెంట్లను చెల్లించాలి.

ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖలను నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి పూర్తిగా విఫలమయ్యారు. ముఖ్యమంత్రి ఏనాడైనా ఒక ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్ కు వెళ్లి విద్యార్థుతో భోజనం చేసావా. ఒకనాడైనా విద్యార్థులను పరామర్శించావా అధికారంలోకి వచ్చాక ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలను విస్మరిస్తున్నాడు రేవంత్ రెడ్డి.

రేవంత్ రెడ్డి ప్రాధాన్యతలు వేరు. ఫోర్త్ సిటీ కడతా ఆరు లైన్ల రోడ్డు మీ భూముల దాకా వేసుకుంటా.. ఇవి నీ ప్రాధాన్యతలు.కోట్ల రూపాయల డబ్బు ఉత్సవాల పేరుతో వృధా చేశారు. పిల్లలు భోజనం చేసే అన్నం చూస్తే ఆవేదన కలిగింది. మీరు దొడ్డు బియ్యంతో అన్నం పెడుతుంటే ముద్దలాగ అయిన అన్నాన్ని విద్యార్థులు తినలేక ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

తక్షణమే ప్రభుత్వం హాస్టల్ మెస్ బిల్లులన్నీ విడుదల చేయాలి. ఆరు నెలలుగా సిద్దిపేట ఇంటిగ్రేటెడ్ హాస్టల్ కి బిల్లులు విడుదల చేయలేదు. ఆరు నెలలుగా బిల్లులు లేకుండా విద్యార్థులకు భోజనం ఏ విధంగా పెడతారు అటెండర్ అన్నం పెడుతున్నప్పుడు విద్యార్థులు అర్ధాలతో ఉన్నారు మెస్ బిల్లులు విడుదల చేయాలని గుర్తు చేయండి.

కనీసం అన్నం తినేటప్పుడు అయినా విద్యార్థులు గుర్తొచ్చి మెస్ బిల్లులు విడుదల చేస్తాడేమో. పాలన అంటే ప్రతిపక్షాల మీద కేసులు పెట్టడం ప్రతిపక్ష నేతలను అరెస్టు చేయడం కాదు. పాలన అంటే ఇచ్చిన హామీలను అమలు చేయడం. ప్రజల మధ్యలో ఉండడం. పోలీసుల మధ్య ఉండడం కాదు. ప్రశ్నించే గొంతులను నొక్కే ప్రయత్నం చేస్తున్నారు మూ అక్రమ కేసులు పెట్టి జైల్లో వేసే ప్రయత్నం చేస్తున్నారు. పెట్టాల్సింది అక్రమ కేసులు కాదు పేద విద్యార్థులకు అన్నం పెట్టు." అని హరీశ్ రావు అన్నారు.

# 654.85 బిలియన్ డాలర్లకు ఫారెక్స్ రిజర్వ్ నిల్వల పతనం..!

న్యూఢిల్లీ, డిసెంబర్ 13:భారతీయ విదేశీ మారక ద్రవ్యం నిల్వలు తగ్గుముఖం పట్టాయి. ఈ నెల ఆరో తేదీతో ముగిసిన వారానికి భారత్ ఫారెక్స్ రిజర్వు నిల్వలు 3.235 బిలియన్ డాలర్లు తగ్గి 654.857 బిలియన్ డాలర్లకు చేరాయని ఆర్బీఐ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపింది. వలు వారాలుగా వరుస పతనం తర్వాత గత నెల 29తో ముగిసిన వారానికి 1.51 బిలియన్ డాలర్లు వృద్ధి చెందిన ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు 658.091 బిలియన్ డాలర్లకు చేరాయి. సెప్టెంబర్ నెలాఖరులో 704.885 బిలియన్ డాలర్లకు ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు చేరుకున్నాయని ఆర్బీఐ తెలిపింది.

ఈ నెల ఆరో తేదీతో ముగిసిన వారానికి ఫారెక్స్ రిజర్వ్ నిల్వల్లో కీలకమైన ఫారిన్ కరెన్సీ అసెట్స్ (ఎఫ్సీఏస్) 3.228 బిలియన్ డాలర్లు తగ్గి 656.623 బిలియన్ డాలర్లకు చేరాయి. బంగారం రిజర్వు నిల్వలు 43 మిలియన్ డాలర్లు పతనమై 66.936 బిలియన్ డాలర్లకు చేరాయి. స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ (ఎస్డీఆర్స్) 25 మిలియన్ డాలర్లు పతనమై 18.031 బిలియన్ డాలర్ల వద్ద స్థిర పడ్డాయి. ఇక అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్)లో భారత్ ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు మాత్రం 12 మిలియన్ డాలర్లు వృద్ధితో 4.266 బిలియన్ డాలర్లకు చేరాయని ఆర్బీఐ తెలిపింది.

# 'ఒకే దేశం, ఒకే ఎన్నిక'పై బహిరంగ చర్చ కోరుతున్నా, ఆర్టికల్ 370 మాదిరిగా జరుగకూడదు -ఒమర్ అబ్దుల్లా

శ్రీనగర్, డిసెంబర్ 13: జమిలి ఎన్నికలకు సంబంధించిన 'ఒకే దేశం, ఒకే ఎన్నిక' బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతున్నది. ఈ నేపథ్యంలో జమ్ముకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా దీనిపై స్పందించారు. 'ఒకే దేశం, ఒకే ఎన్నిక'పై బహిరంగ చర్చ జరుగాలని తాను కోరుతున్నట్లు తెలిపారు. జమ్ముకశ్మీర్ స్వయం ప్రతిపత్తికి సంబంధించిన ఆర్టికల్ 370 రద్దు మాదిరిగా జరుగకూడదని చెప్పారు. 'ఈ బిల్లు ఇంకా పార్లమెంటు ముందుకు రాలేదు. దానిపై సభలో చర్చ జరుగుతుంది. చర్చ బహిరంగంగా ఉండాలి. 2019లో ఆర్టికల్ 370 రద్దు జరిగినట్లుగా ఇది ఉండకూడదు. ఈ బిల్లును బహిరంగంగా చర్చించాలి' అని మీడియాతో అన్నారు.కాగా, తమ పార్టీ నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్సీ) ఎంపీలతో ఈ బిల్లు గురించి చర్చించి వారి అభిప్రాయం తెలుసుకుంటామని జమ్ముకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా తెలిపారు.

# ఓటీటీలోకి వచ్చేసిన విశ్వక్‌సేన్ 'మెకానిక్ రాకీ'



టాలీవుడ్ ఇండస్ట్రీలో యూత్‌లో మంచి క్రేజ్ ఉన్న కథానాయకుడు విశ్వక్‌సేన్ ఆయన సినిమా వస్తుందంటే అంచనాలు సర్వసాధారణం. అయితే రీసెంట్‌గా విశ్వక్ ప్రధాన పాత్రలో వచ్చిన తాజా చిత్రం 'మెకానిక్ రాకీ' రవితేజ ముళ్లపూడి (డెబ్యూ) దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో మీనాక్షి చౌదరి, శ్రద్ధా శ్రీనాథ్ కథానాయికలుగా నటించారు. ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ యాక్షన్ కామెడీ ఫిల్మ్ యూత్‌ను ఆకట్టుకుంది. ఇప్పుడు తాజాగా ఓటీటీలోకి వచ్చేసింది ఈ చిత్రం. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ లోఈ సినిమా ప్రస్తుతం స్ట్రీమింగ్ అవుతుంది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. బీటెక్‌ని మధ్యలోనే ఆపేసి తండ్రి రామకృష్ణ(నరేష్ వీకే) నడుపుతున్న గ్యారేజీలోనే మెకానిక్‌గా సెటిల్ అవుతాడు నగుమోము రాకేష్ అలియాస్ రాకీ(విశ్వక్‌సేన్). కార్లను బాగుచెయ్యడం తోపాటు, డ్రైవింగ్ కూడా నేర్పుతుంటాడు. ఓ రోజు రాకీ స్కూల్లో డ్రైవింగ్ నేర్చుకోవడానికి మాయ(శ్రద్ధా శ్రీనాథ్) అనే అమ్మాయి వస్తుంది. ఆ అమ్మాయికి డ్రైవింగ్ నేర్పే క్రమంలో ఇద్దరు ఫ్రెండ్స్ అవుతారు. తాను బీటెక్ మధ్యలో ఎందుకు మానేసింది కాలేజ్‌లో తన స్నేహితుడు చెల్లెలు ప్రియ(మీనాక్షి చౌదరి)తో తన ప్రేమకథ.. ఇవన్నీ చెప్పడం మొదలుపెడతాడు రాకీ. అసలు ప్రియకు తనెందుకు దూరమయ్యాడు? వీరిద్దరూ విడిపోవడంలో తన స్నేహితుడి పాత్ర ఏంటి ప్రియ కోసం రాకీ చేసిన సాహసం ఏంటి? అసలు మాయ ఎవరు ఈ ప్రశ్నలకు సమాధానమే మిగతా కథ.




# మోహన్ బాబుకు షాక్.. ముందస్తు బెయిల్ పిటిషన్ విచారణ వాయిదా.!

హైదరాబాద్, డిసెంబర్ 13: టాలీవుడ్ సీనియర్ నటుడు మోహన్ బాబు తెలంగాణ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే.

జల్‌పల్లిలో ఉన్న తన నివాసంలో జర్నలిస్టుపై దాడి ఘటనకు సంబంధించి ఆయనపై పహాడీ షరీష్ పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేశారు. ఈ ఘటనలో మొదట మోహన్ బాబుపై 118(1) బీఎన్ఎస్ సెక్షన్ కింద కేసు నమోదయ్యింది.

అనంతరం లీగల్ ఒపీనియన్ తీసుకున్న పహాడీ షరీఫ్ పోలీసులు గురువారం నాడు 109 సెక్షన్ కింద హత్యాయత్నం కేసు కూడా నమోదు చేశారు.

అయితే ఈ కేసుకు సంబంధించి హైకోర్టులో మోహన్ బాబు ముందస్తు బెయిల్ పిటిషన్‌ను దాఖలు చేసిన విషయం తెలిసిందే. పోలీసులు తదుపరి దర్యాప్తు చేపట్టకుండా ఆదేశాలు ఇవ్వాలని ఈ పిటిషన్‌లో పేర్కొన్నాడు. కాగా.. ఈ పిటిషన్‌ను నేడు విచారించిన ధర్మాసనం పోలీసులు తదుపరి దర్యాప్తు చేపట్టకుండా, అరెస్టు చేయకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలన్న మోహన్ బాబు అభ్యర్థనను హైకోర్టు తిరస్కరించింది. అలాగే

# భారీగా తగ్గిన బంగారం.. అదే బాటలో వెండి..!

హైదరాబాద్, డిసెంబర్ 13:జ్యువెల్లర్లు, కొనుగోలు దారుల నుంచి గిరాకీ రావడంతోపాటు జోరుగా విక్రయాలు సాగుతుండటంతో దేశ రాజధాని ఢిల్లీలో బంగారం, వెండి ధరలు శుక్రవారం ఒక్కరోజే భారీగా తగ్గుముఖం పట్టాయి. మళ్లీ తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.80 వేల దిగువకు చేరుకున్నది. అంతర్జాతీయ మార్కెట్లలో బలహీన ధోరణి కూడా దేశీయంగా బంగారం, వెండి ధరలు తగ్గడానికి మరో కారణంగా ఉంది. శుక్రవారం 24 క్యారట్ల బంగారం తులం ధర రూ.1,400 తగ్గి రూ.79,500లకు పడిపోయింది. గురువారం తులం బంగారం ధర రూ.80,900 వద్ద స్థిర పడింది. మరోవైపు, కిలో వెండి ధర రూ.4,200 పతనమై రూ.92,800 వద్దకు పడిపోయింది. డిసెంబర్ నెలలో భారీగా వెండి ధర పతనం కావడం ఇదే మొదటిసారి. గురువారం కిలో వెండి ధర రూ.97,000 పలికింది. శుక్రవారం 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.1,400 పతనమై రూ.79,100 లకు చేరుకున్నది. గురువారం 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం ధర రూ.80,500 పలికింది.

మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో గోల్డ్ కాంట్రాక్ట్స్ ఫిబ్రవరి డెలివరీ తులం బంగారం ధర రూ.539 తగ్గి రూ.77,430లకు చేరుకుంది. మార్చి డెలివరీ కిలో వెండి ధర రూ.1,104 పతనమై రూ.91,529 వద్ద స్థిర పడింది. అంతర్జాతీయ మార్కెట్లో కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ బంగారం ధర 18.60 డాలర్లు నష్టపోయి 2690.80 డాలర్లు పలికింది. కామెక్స్ సిల్వర్‌లో ఔన్స్ వెండి ధర 1.42 శాతం పతనంతో 31.17 డాలర్లు పలికింది.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.
Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.'Editor: B. Devadas. **RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com.